

3 లో గణనాథుని దర్శించుకున్న స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్:ఆలయ ఈవో పెంచల కిషోర్

RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM


**విలేకరులు కావలెను**


సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0

ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :210 సంపాదకులు: కలిచేటి వెంకయ్య ఆదివారం 28 జూన్ 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad





## భావోద్వేగభరితంగా వెలిగొండ నిర్వాసితులతో

# సీఎం ముఖాముఖి



- తమ కష్టాలను గుర్తించి... పరిష్కరిస్తుంది చంద్రబాబే అంటూ కళ్లనీళ్లు పెట్టుకున్న నిర్వాసితులు
- పునరావాసం అడిగితే... అరెస్టులు చేశారంటూ నాటి పాలనను గుర్తు చేసుకున్న రైతులు
- పునరావసం అందుతుండడంతో పిల్లల భవిష్యత్తుపై భరోసా కలిగిందన్న నిర్వాసితులు
- తమ 30 ఏళ్ల కల నెరవేరుతోందంటూ సంతోషం వ్యక్తం చేసిన రైతులు
- నిర్వాసితుల త్యాగానికి తగ్గ ఫలితాలు అందించే బాధ్యత తనదంటూ ముఖ్యమంత్రి భరోసా

**యర్రగొండపాలెం, జూన్ 27:సింధూరదర్శిని:**మార్కాపురం జిల్లా దోర్నాల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించడంతోపాటు... ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసితులు, రైతులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అయితే ఈ సమావేశం ఆసాంతం భావోద్వేగభరిత వాతావరణం మధ్య సాగింది. ప్రాజెక్టు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడంతోపాటు... పునరావాసం విషయంలోనూ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నందుకు నిర్వాసితులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పునరావాసం విషయంలో నాటి ప్రభుత్వ వేధింపులను రైతులు, నిర్వాసితులు ఈ సమావేశంలో వివరించారు. పునరావాసం అందించే నిమిత్తం రూ.300 కోట్లు ఇవ్వడానికి స్వయంగా సీఎం రావడంపై సుంకేశుల గ్రామానికి చెందిన దూదేకుల ఖాసీం వలీ అనే నిర్వాసితుడు భావోద్వేగానికి గురయ్యారు. తమ బాధలను, తమను గుర్తించి పరిష్కారం చూపింది చంద్రబాబే అంటూ ఖాసీం వలీ కన్నీళ్లు పెట్టుకున్నారు. గత పాలకులు పునరావాసం అడిగితే అరెస్టులు చేసి వేధించారంటూ నాటి సంగతులను నిర్వాసితులు గుర్తు చేసుకున్నారు. తమ హక్కులను కాలరాసే విధంగా తమను బంధించారని వెలిగొండ ప్రాజెక్ట్ పరిధిలోని రైతులు సీఎంకు వివరించారు. పునరావాసం డబ్బులు అందుతుండడంతో తమ పిల్లల చదువు, భవిష్యత్తుపై భరోసా కలిగిందని మరో నిర్వాసితుడు హనుమ ప్రసాద్ చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను చకచకా చేపట్టడం ద్వారా తమ 30 ఏళ్ల కలను సాకారం చేస్తున్నారంటూ కొందరు రైతులు పాదాభివందనం చేసే ప్రయత్నం చేయగా వారిని సీఎం నివారించారు. ఆ తర్వాత రైతులు, నిర్వాసితులు మాట్లాడిన అంశాలపై సీఎం చంద్రబాబు స్పందించారు. ఏ ఒక్కరికీ నష్టం కలగకుండా.. ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే గ్యారెంటీ తనది అంటూ నిర్వాసితులకు సీఎం భరోసా ఇచ్చారు. 4 జిల్లాల తలరాతలు మార్చేందుకు సహకరించిన నిర్వాసితుల త్యాగానికి తగ్గ ఫలాలు అందిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మొత్తంగా వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో మొత్తంగా 7,225 మంది నిర్వాసితులు ఉంటే కేవలం 96 మందికే ఆర్ అండ్ ఆర్ నిధులను గత ప్రభు త్వం అందిచింది. శనివారం నాడు 2351 మంది నిర్వాసితులకు రూ.300 కోట్ల మేర ఆర్ అండ్ ఆర్ నిధులు సీఎం చంద్రబాబు అందించారు. మార్కాపురం, ఎర్రగొం డపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల రైతులు ఈ సమావేశా నికి హాజరయ్యారు. రైతుల మధ్యనే కూర్చొని ముఖాముఖిలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

### అమరావతి రైతుల ఆగ్రహానికి కారణం

## వైసీపీ ద్వంద్వ వైఖరే

**మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**అమరావతి, జూన్ 27: సింధూరదర్శిని:** అమరావతి విషయంలో రాష్ట్ర ప్రజలను, రైతులను మోసం చేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు మళ్లీ రైతుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. అమరావతి రాజధానిని ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేసి, వేలాది మంది రైతుల జీవితాలతో చెలగాటమాడిన వారే ఇప్పుడు 'అమరావతి రైతు పరిరక్షణ' పేరుతో కొత్త నాటకాలు ఆడటం సిగ్గుచేటు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అందుకే వైసీపీ నాయకులు ఎక్కడికి వెళ్లినా తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు అని అన్నారు. రాజకీయాల కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, ప్రజల సహనాన్ని పరీక్షిస్తే ప్రజల నుంచి తీవ్ర ప్రతిస్పందనే వస్తుంది. ప్రజలను రెచ్చగొట్టి ఆ తర్వాత బాధితులమని నటించడం వైసీపీకి అలవాటైపోయింది. ఆ రాజకీయాలకు కాలం చెల్లింది అని

మిగతా 2లో...

## భాగ్యరాజ్‌కు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

### సీఎం విజయ్ ఆదేశాలు

- ప్రముఖ తమిళ దర్శకుడు, నటుడు కె. భాగ్యరాజ్ (73) కన్నుమూత
- గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన వైనం
- భాగ్యరాజ్ మృతి తమిళ సినిమాకు తీరని లోటని సీఎం సంతాపం
- ఆయన బహుముఖ ప్రజ్ఞను కొనియాడిన ముఖ్యమంత్రి



**చెన్నై:** ప్రముఖ తమిళ సినీ దర్శకుడు, నటుడు, రచయిత కె. భాగ్యరాజ్ (73) శనివారం కన్నుమూశారు. గుండెపోటు కారణంగా ఆయన తుది శ్వాస విడిచారు. భాగ్యరాజ్ మరణం పట్ల తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియలను పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని ఆదేశించారు. భారతీయ సినిమాకు భాగ్యరాజ్ చేసిన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో...

## మూడు రోజుల సీషెల్స్ పర్యటనకు బయల్దేరిన మోదీ



- నేటి నుంచి 29 వరకు సీషెల్స్‌లో పర్యటించనున్న మోదీ
- సీషెల్స్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రధాని
- విజయ్ మహాసాగర్‌లో సీషెల్స్ ఒక ప్రధాన భాగస్వామి అన్న మోదీ

**ఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటనకు గాను సీషెల్స్ దేశానికి బయల్దేరారు. సీషెల్స్ నేషనల్ డే 'గోల్డెన్ జూబ్లీ' వేడుకలకు మోదీ 'గెస్ట్ ఆఫ్ ఆనర్' గా హాజరవుతున్నారు. సీషెల్స్ కు బయల్దేరే ముందు ఎక్స్ వేదికగా మోదీ స్పందిస్తూ... "నా మిత్రుడు, సీషెల్స్ అధ్యక్షుడు డాక్టర్ పాట్రిక్ హెర్మినీ ఆహ్వానం మేరకు నేను జూన్ 27 నుంచి 29 వరకు సీషెల్స్‌లో పర్యటిస్తున్నాను" అని తెలిపారు. "సీషెల్స్ అనేది కేవలం ఒక ద్వీప దేశం మాత్రమే కాదు. భారత రక్షణ రంగానికి అదొక కీలక సముద్ర దేశం. హిందూ మహాసముద్రంలో

మిగతా 2లో...

## రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

- గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన కేంద్రమంత్రి
- ఈ జులై 31 లోపు ఏడు ప్రధాన నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభం కానున్నట్లు వెల్లడి




**ఢిల్లీ:** డ్రైవర్లను భాగస్వాములుగా చేసే సహకార నమూనాతో ఈ ప్లాట్‌ఫామ్ పనిచేస్తుందన్న అమిత్ షా 'సహకారం ద్వారానే శ్రేయస్సు' అనే ప్రధాని మంత్రాన్ని సాకారం చేస్తున్నట్లు వ్యాఖ్య రవాణా రంగంలో సహకార స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో 'భారత్ ట్యాక్సీ' దేశవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించబోతోందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. రాబోయే రెండు సంవత్సరాల్లో దేశంలోని 500కు పైగా నగరాలు, పట్టణాల్లో ఈ సహకార మొబిలిటీ ప్లాట్‌ఫామ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన

మిగతా 2లో...

## భాగ్యరాజ్‌కు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు- సీఎం విజయ్ ఆదేశాలు

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఒక సంతాప సందేశాన్ని విడుదల చేశారు. భాగ్యరాజ్ మరణం తమిళ చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర సాంస్కృతిక రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. దర్శకుడిగా, నటుడిగా, కథా రచయితగా, సంగీత దర్శకుడిగా బహుముఖ ప్రజ్ఞ కనబరిచిన అరుదైన ప్రతిభాశాలి అని కొనియాడారు. తన విలక్షణమైన కథన శైలి, సహజమైన హాస్యం, గ్రామీణ నేపథ్యాలను వాస్తవికంగా చూపిన విధానంతో తమిళ సినిమాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని గుర్తుచేశారు.ఆయన సినిమాలు కేవలం వినోదాన్ని పంచడమే కాకుండా, మానవ విలువలు, సామాజిక అంశాలను ప్రతిబింబించాయని సీఎం విజయ్ వివరించారు. ప్రముఖ దర్శకుడు భారతీరాజా వద్ద సహాయకుడిగా సినీ జీవితాన్ని ప్రారంభించిన భాగ్యరాజ్, 1979లో 'సువారిల్లత చిత్రంగళ్' చిత్రంతో దర్శకుడిగా పరిచయమయ్యారు. తర్వాత ఎన్నో విజయవంతమైన చిత్రాలకు దర్శకత్వం వహించి, తమిళ ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. భాగ్యరాజ్ మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు.

## అమరావతి రైతుల ఆగ్రహానికి కారణం వైసీపీ ద్వంద్వ వైఖరే

(మొదటిపేజీ తరువాయి)

అచ్చెన్నాయుడు అన్నారు. అమరావతి రైతుల నిరసనలను అణచివేసేందుకు వైసీపీ పాలనలో ఎలాంటి దౌర్జన్యాలు జరిగాయో రాష్ట్ర ప్రజలకు ఇంకా గుర్తున్నాయని, ఇప్పుడు అదే రైతుల పేరుతో రాజకీయ పర్యటనలు చేయడం పూర్తిగా అవకాశవాద రాజకీయమని విమర్శించారు. గొడ్డలి పార్టీ నాయకుల పర్యటన సందర్భంగా శాంతిభద్రతలను కాపాడేందుకు విధుల్లో ఉన్న పోలీసులపైనే దాడి చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని మంత్రి మండిపడ్డారు. ఈ ఘటనలో పలువురు పోలీసులు గాయపడటం అత్యంత విచారకరమని, ప్రజాస్వామ్యంలో పోలీసులపై దాడులకు ఎలాంటి సమర్థన ఉండదని స్పష్టం చేశారు. ప్రజలను రెచ్చగొట్టడం... ఉద్రిక్తతలు సృష్టించడం... తర్వాత నాటకాలు ఆడటం గొడ్డలి పార్టీ రాజకీయాలుగా మారాయి. అలాంటి చౌకబారు రాజకీయాలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇక ఏమాత్రం నమ్మరు. అమరావతి రైతుల మనోభావాలను గౌరవించాల్సిందే తప్ప, వారిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం మానుకోవాలి అని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

## మూడు రోజుల సీషెల్స్ పర్యటనకు బయల్దేరిన మోదీ

(మొదటిపేజీ తరువాయి)

భద్రత, శాంతిని పెంపొందించడానికి భారత్ తెచ్చిన 'విజన్ మహాసాగర్' వ్యూహంలో సీషెల్స్ ఒక ప్రధాన భాగస్వామి" అని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు హెర్మినీతో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. మరోవైపు, సీషెల్స్ నేషనల్ అసెంబ్లీని (పార్లమెంట్‌ను) ఉద్దేశించి ప్రసంగించబోతున్న తొలి భారత ప్రధానమంత్రిగా మోదీ సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు. ఈ పర్యటన సందర్భంగా అక్కడ స్థిరపడిన భారత సంతతి ప్రజలను కూడా ప్రధాని కలవనున్నారు.

## రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేశారు. నేడు గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా అమిత్ షా ఈ కీలక ప్రకటన చేశారు. గుజరాత్‌లోని అన్ని ప్రధాన నగరాల్లో టూ-వీలర్లు, ఆటో-రిక్షాలు, ఫోర్-వీలర్లు అనే మూడు విభాగాల్లోనూ భారత్ ట్యాక్సీ సేవలు అధికారికంగా ప్రారంభమయ్యాయని అమిత్ షా తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా సేవలు అందిస్తున్న ఈ ప్లాట్‌ఫామ్, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయి కార్యకలాపాలు మొదలుపెట్టిందని వివరించారు. ఈ సంస్థ జాతీయ విస్తరణలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు. విస్తరణ ప్రణాళికల గురించి వివరిస్తూ.. రాబోయే నెల్లో దేశవ్యాప్తంగా భారత్ ట్యాక్సీ వేగంగా కార్యకలాపాలు ప్రారంభిస్తుందని ఆయన అన్నారు. "ఈ వేదిక నుంచి నేను స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. రాబోయే ఏడాదిన్నర నుంచి రెండేళ్లలోపు, మేము 500కు పైగా నగరాలకు చేరుకుంటాం. దేశంలో 'సేవలు అందని ప్రదేశమంటూ ఉండదు" అని అమిత్ షా నొక్కి చెప్పారు. జులై 31వ తేదీలోగా నాగ్‌పూర్, పుణే, ముంబై, లక్నో, చండీగఢ్, జైపూర్, కోల్‌కతా వంటి ఏడు కీలక నగరాల్లో సేవలు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు.భారత్ ట్యాక్సీ ప్రత్యేకత సహకార నమూనా అని అమిత్ షా తెలిపారు. ఇందులో డ్రైవర్లు కేవలం కాంట్రాక్టర్లుగా కాకుండా సంస్థలో వాటాదారులుగా, సభ్యులుగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. "ఇప్పటికే సుమారు ఏడు లక్షల మంది 'సారథులు' (డ్రైవర్-సభ్యులు) భారత్ ట్యాక్సీ కుటుంబంలో భాగమయ్యారు. ఈ రోజు మీరు కూడా ఈ కుటుంబంలో చేరడం చాలా సంతోషంగా ఉంది" అని గుజరాత్‌లో కొత్తగా చేరిన సభ్యులను ఉద్దేశించి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'సహకారం ద్వారానే శ్రేయస్సు' అనే మంత్రాన్ని సాకారం చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని అమిత్ షా పేర్కొన్నారు. మొబిలిటీ, రవాణా రంగాల్లో సహకార ఉద్యమాన్ని విస్తరించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. భారత్ ట్యాక్సీలో చేరడం ద్వారా డ్రైవర్లు తమ శ్రేయస్సు, గౌరవం, భద్రతకు మార్గం సుగమం చేసుకున్నారని ఆయన అన్నారు. భవిష్యత్తులో భారత రవాణా రంగంలో భారత్ ట్యాక్సీ ఒక ప్రధాన సహకార సంస్థగా ఎదుగుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# మతసామరస్యానికి ప్రతీక రొట్టెల పండుగ

### మతసామరస్యానికి, భక్తుల ప్రగాఢ విశ్వాసానికి ప్రతీక రొట్టెల పండుగ

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాం: జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

### కుటుంబ సమేతంగా రొట్టెను స్వీకరించిన కలెక్టర్ దంపతులు





నెల్లూరు( సింధూర దర్శిని) 27 జూన్ నెల్లూరు జిల్లా ; నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల శనివారం కుటుంబ సమేతంగా దర్గాను సందర్శించారు. అనంతరం స్వర్ణాల చెరువు ఘాట్ వద్ద భక్తులతో మమేకమై సాంప్రదాయబద్ధంగా రొట్టెను స్వీకరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ, రొట్టెల పండుగ మతసామరస్యానికి, భక్తుల ప్రగాఢ విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనమని అన్నారు. దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు విచ్చేసే ఈ ఆధ్యాత్మిక వేడుకను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు



తీసుకున్నామని చెప్పారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు తదితర అంశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. మంత్రి నారాయణ ప్రత్యేక చొరవతో భక్తుల భద్రత కోసం నాలుగు ప్రత్యేక డ్రోన్లను 24గంటలు విజువల్స్ పరిశీలించేందుకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.జిల్లా పోలీసు శాఖ, నగరపాలక సంస్థ, రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులు నిరంతరం సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లా ఎస్పీ అజిత, మున్సిపల్ కమిషనర్ నందన్ ప్రతిరోజు దర్గా ప్రాంతంలో పర్యటిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.భక్తుల రద్దీకి అనుగుణంగా అన్ని చర్యలు చేపట్టామని, జిల్లా యంత్రాంగం కల్పించిన సౌకర్యాల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేయడం ఆనందంగా ఉందన్నారు. రొట్టెల పండుగ ముగిసే వరకు అప్రమత్తంగా పనిచేస్తూ భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

### ముందస్తు ఏర్పాట్లను పరిశీలించి, దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్



ఓబులవారిపల్లె (సింధూర దర్శిని) 27 తిరుపతి జిల్లా ; ఓబులవారి పల్లె మండలంలోని ముక్కవారిపల్లి పంచాయతీ వద్ద జూలై 2న వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్)(వీబీజీ రాంజీ) పథకాన్ని ప్రారంభించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు.

శనివారం మధ్యాహ్నం ఓబులవారి పల్లె మండలంలోని ముక్కవారిపల్లి పంచాయతీ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్న కార్యక్రమానికి సంబంధించి బహిరంగ సభ, హెలిప్యాడ్ ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ కమీషనర్ కృష్ణ తేజ, కోడూరు ఎం.ఎల్.ఎ అరవ శ్రీధర్, జిల్లా ఎస్.పి. ఎల్.సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, కుడా ఛైర్మన్ ఎం.రుపానందరెడ్డి లతో కలిసి పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వి.బి.జి.రామ్ జీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు జూలై 2 న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులుశివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేయుచున్నారన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 15 నుండి 20 వేల మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో వారి కోసం సీటింగ్ ఏర్పాట్లు, పార్కింగ్ ప్లేసులు, టాయిలెట్స్, త్రాగు నీరు, గ్యాలరీల ఏర్పాటు చేయాలని, సభావేదిక వద్ద నిరంతర విద్యుత్, మెడికల్ క్యాంపులు తదితర ఏర్పాట్లను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఏర్పాట్లను కోడూరు ఎమ్మెల్యే , కుడా ఛైర్మన్ రూపానంద రెడ్డి మరియు పంచాయతీ రాజ్ కమిషనర్ వారి టీమ్‌తో కలిసి స్వయంగా సమీక్షించారని రాబోయే నాలుగు రోజుల్లో మిగిలిన పనులన్నింటినీ పూర్తి స్థాయిలో చేపట్టి ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేయడానికి అన్ని రకాల కార్యాచరణలను సిద్ధం చేసుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్.డి.ఓ రాం మోహన్, డ్వామా పి.డి. మద్దిలేటి, డి.పి.ఓ సుశీలా దేవి, డి.ఆర్.డి.ఎ పి.డి శోభన్ బాబు, ఆర్ డ బి ఎస్.ఈ. రాజా నాయక్, విద్యుత్ శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భాగ్యరాజ్ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు: పవన్ కళ్యాణ్

అమరావతి జూన్ 27: (సింధూర దర్శిని): భారతీయ చలనచిత్ర పరిశ్రమలో, ముఖ్యంగా కోలీవుడ్‌లో ఒక అద్భుతమైన శకం ముగిసింది. తన విలక్షణమైన స్క్రీన్‌ప్లే మ్యాజిక్‌తో దశాబ్దాల పాటు ప్రేక్షకులను అలరించిన ప్రముఖ దర్శకుడు, నటుడు, రచయిత కె. భాగ్యరాజ్ ఈ ఉదయం చెన్నైలో కన్నుమూశారు. ఆయన మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ఉప



ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.భాగ్యరాజ్ గారు కేవలం దర్శకుడే కాదు... 'స్క్రీన్‌ప్లే కింగ్'గా ఇండియన్ సినిమాలో చెరగని ముద్ర వేశారని పవన్ కళ్యాణ్ గుర్తుచేసుకున్నారు. ఒక సాధారణ సహాయ నటుడిగా, రచయితగా సినీ ప్రస్థానం ప్రారంభించిన భాగ్యరాజ్.. ఆ తర్వాత తమిళ ఇండస్ట్రీలో టాప్ డైరెక్టర్‌గా, హీరోగా తనదైన ముద్ర వేశారన్నారు. చిత్ర రంగంలో భాగ్యరాజ్ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఆయన కథ, స్క్రీన్‌ప్లే అందించిన ఎన్నో క్లాసిక్ సినిమాలు తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో రీమేక్ అయి విజయాలు అందుకున్నాయని కొనియాడారు.ప్రేమ, మధ్యతరగతి కుటుంబాల ఎమోషన్స్, హ్యూమర్‌ను సరికొత్తగా మిక్స్ చేస్తూ ఆయన సినిమాలు మలిచిన తీరు ఒక తరం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుందని పవన్ అన్నారు. మన పక్కింటి అబ్బాయిలాంటి పాత్రలతోనే ఆయన మెప్పించారన్నారు. ఈ విషాద సమయంలో భాగ్యరాజ్ కుటుంబ సభ్యులకు (భార్య పూర్ణిమ, కుమారుడు శాంతను, కుమార్తె శరణ్య) భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



## శాశ్వత నిత్య అన్నదానమునకు విరాళం

బుచ్చిరెడ్డిపాలెం (సింధూరదర్శిని) 27జూన్ నెల్లూరు జిల్లా; బుచ్చిరెడ్డిపాలెం జొన్నవాడ క్షేత్రంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం నందు సహాయక కమిషనర్ ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో నెల్లూరు వాస్తవ్యులు గునపాటి మోనీష్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు శాశ్వత నిత్య అన్నదానమునకు రూ. 1,00,000/- విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు దాత గోత్రనామములతో శ్రీమల్లికార్జున స్వామి వారికి శ్రీకామాక్షితాయి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేయించి, శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరును జిల్లా కేంద్రంగా చేయాలి

### కంకణాల పెంచలనాయుడు




గూడూరు (సింధూర దర్శిని) 27 జూన్ నెల్లూరు జిల్లా ; గూడూరు ను జిల్లా చేయాలని గత 209 రోజులుగా గాంధీ బొమ్మ సెంటర్ లో ఏర్పాటు చేసిన శిబిరం వద్దకు గూడూరు ప్రజలు వచ్చి సంఘీభావం తెలుపుతున్నారు. 27 మండలాలు కలిగి ఉన్న మన గూడూరును 16 మండలాలు చేసారు, 16 మండలాలను వైసిపి గవర్నమెంట్ లో 5 మండలాలుగా చేసారు. ఇప్పుడున్న టిడిపి గవర్నమెంట్ లో 3 మండలాలుగా చేసారు. దక్షిణ కోస్తాలో ఉన్న గూడూరు ను రాయలసీమలో కలిపారు అని గూడూరు జిల్లా పోరాట సమితి అధ్యక్షుడు కంకణాల పెంచల నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో యారం వెంకట,సుబ్బయ్య, మంజులమ్మ, శ్రీగౌరి, చిరంజీవి, ఉప్పు రాము,కనగలూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### ఆలయ చైర్మన్ కంటి రామ్మోహన్‌రావు



గూడూరు(సింధూర దర్శిని) 27 జూన్ నెల్లూరు జిల్లా; గూడూరు పట్టణంలోని రాజావీధిలో కొలువై ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ఆలయంలో విశేష పూజలు,హోమాలు నిర్వహించారు.అనంతరం తిరుచ్చి ఉత్సవం వైభవంగా జరిగింది.భక్తులు విరివిగా పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమాలు దేవస్థాన చైర్మన్ శ్రీ కంటి రామ్మోహన్ రావు, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఉభయ దాతలుగా అశోక్ కుమార్, కమలాబాయి వ్యవహరించారు.

## గణపయ్యకు రెండు లక్షల 50 వేల రూపాయలు విరాళాలు




కాణిపాకం( సింధూర దర్శిని) 27 జూన్ చిత్తూరు జిల్లా; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారికి వెండి టెంకాయ, మరియు లడ్డు, ఆకారాలు విరాళం సుమారు 1 కిలో సుమారు విలువ 2,50,000 రూపాయలు, దాత- పీయూష్ అగర్వాల్, రాజస్థాన్ వాస్తవ్యులు, స్వామివారికి విరాళంగా సమర్పించారు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన సూపర్డెంట్ కోదండపాణి, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు
### నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

గూడూరు (సింధూరదర్శిని) 27 జూన్ నెల్లూరు జిల్లా; సీఎం పర్యటనను అధికారులు,నాయకులు కలిసి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కోరారు. చిల్లకూరు మండలంలోని పున్నపువారి పాళెంలో సీఎం సభాస్థలి, హెలిప్యాడ్, తదితర ప్రదేశాలను ఆయన జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిల్లకూరు మండలం పున్నపువారిపాళెం గ్రామంలో జూలై ఒకటో తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. అదే రోజున గ్రామంలో ఉన్న లబ్దిదారులకు ఆయన చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేయనున్నారు. ఈ క్రమంలో భాగంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, జెసి మొగిలి వెంకటేశ్వర్లు,ఇతర అధికారులు, నాయకులు కలిసి గ్రామ సమీపంలో ఉన్న మైదానాన్ని పరిశీలించారు.అక్కడ సభకు ఏర్పాట్లు చేయనున్నారు. పక్కనే వాహనాల పార్కింగ్ స్థలాన్ని కూడా గుర్తించారు. కిలోమీటర్ దూరంలో హెలిప్యాడ్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనకు సంబందించిన ఏర్పాట్లపై ఎమ్మెల్యే సునీల్ కుమార్, అధికారులు, నాయకులు కలిసి సుదీర్ఘంగా చర్చించారు.సీఎం పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అధికారులు,నాయకులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామంలో ఎంపిక చేసిన లబ్దిదారులకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా



పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రజా వేదిక నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజా వేదిక వద్ద పోలీసు శాఖ గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ ప్రాంతంలో రోడ్డు లేక ఇబ్బందులు పడుతుంటే సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో అటవీ అధికారులతో చర్చించి రోడ్డు వేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ కిరణ్ కుమార్, డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్ , ఆర్డీవో అరుణ కుమారి, డిపిఓ కుసుమ , డి ఆర్ డి ఏ పి డి, డీ.ఎస్పీ గిరిధర్, కమిషనర్ మల్లికార్జున రావు, చిల్లకూరు తహసిల్దార్లు గోపీనాథ్ రెడ్డి, గూడూరు తహసిల్దార్ వెంకట ప్రసాద్, ఆర్ ఐ పూర్ణచంద్ , అగ్రికల్చర్ ఏడి అగ్రికల్చర్ , ఏవో భవాని ,ఐసిడిఎస్ సిడిపిఓ షేక్. మెహబూబి, టిడిపి నాయకులు తానంకి నానాజీ, దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, ఓడూరు సతీష్ రెడ్డి, చాకిరి యశ్వంత్ , మట్టం శ్రావణి రెడ్డి, అబ్దుల్ రహీం, గుండాల లీలావతి, చిరంజీవి, కీరవాణి, పెనుబోలు జానకిరామ్ రెడ్డి , మేకల కుమార్ , మునిశేఖర్ గౌడ్ , త్రివిక్రమ్, ఇరగరాజు ఏడుకొండలు, తదితరులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన గుంటూరు రేంజ్ ఐజీ



నెల్లూరు (సింధూర దర్శిని) 27 జూన్ నెల్లూరు జిల్లా ; బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ-2026 సందర్భంగా ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు రేంజ్ ఐజి తో కలసి పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వాజెండ్ల ఈ సందర్భంగా దర్గా ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, భక్తుల రాకపోకలు, క్యూ లైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులు మరియు సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. రొట్టెల పండుగను ప్రశాంత వాతావరణంలో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఐజీ గారు తెలిపారు. విధుల్లో ఉన్న ప్రతి పోలీసు సిబ్బంది భక్తులతో మర్యాదపూర్వకంగా, మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

**బందోబస్తు సూచనలు:**

- మెయిన్ దర్గా క్యూ లైన్లు, ఘాట్ ఏరియా, గేట్--1, గేట్--2 వైపు నుండి వచ్చే అప్రోచ్ రోడ్లను నిరంతరం పర్యవేక్షించాలని, రోడ్లపై ఎలాంటి అడ్డంకులు లేకుండా భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్ కార్ట్స్ లేదా ఇతర రోడ్ అబ్స్ట్రక్షన్స్ వల్ల ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.
- ముఖ్యమైన ఘట్టమైన గంధ మహోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో బందోబస్తు అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
- దర్గా పరిసర ప్రాంతాలు మరియు పార్కింగ్ ప్రాంతాలను 96 సీసీ కెమెరాలు, 26 డ్రోన్ కెమెరాల ద్వారా 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భారీ జనసమ్మర్ధాన్ని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.
- సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అధికారులు దొంగతనాలు, నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, గత సంఘటనలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.
- వాహనాల పార్కింగ్ నిర్వహణ అత్యంత కీలకమని, భక్తులు తమ వాహనాలను కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ప్రత్యేక పాస్‌లు ఉన్న వాహనాలు మినహా ఇతర వాహనాలను దర్గా లోపలికి అనుమతించరాదని స్పష్టం చేశారు.

**ట్రాఫిక్ నియంత్రణ చర్యలు:**

రొట్టెల పండుగ సందర్భంగా ట్రాఫిక్ రాకపోకలు సజావుగా జరిగేలా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని, ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును విజయవంతం చేయాలని సూచించారు. విధుల్లో అలసత్వం, గైర్హాజరు వంటి అంశాలను తీవ్రంగా పరిగణించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌ల ద్వారా యాంటీ సబోటేజ్ తనిఖీలు నిరంతరం కొనసాగించాలని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు QRT బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బందోబస్తులో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి అవసరమైన వసతులు, భోజన ఏర్పాట్లు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీమతి జన సౌజన్య అదనపు ఎస్పీ అప్పారావు, దీక్షలు ఘట్టమనేని శ్రీనివాసరావు, చంద్రమోహన్, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గణనాథుని దర్శించుకున్న స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్:ఆలయ ఈవో పెంచల కిషోర్

కాణిపాకం ( సింధూర దర్శిని) 27 జూన్ చిత్తూరు జిల్లా ; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభిరామ్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, ఈ.వో పెంచల కిషోర్, ఈ కార్యక్రమంలో చిత్తూరు డిపిఓ సుధాకర్, చిత్తూరు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్ సూపర్డెంట్ కోదండపాణి, చిత్తూరు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రొట్టెల పండుగ భక్తుల రద్దీకి భారీ ఏర్పాట్లు

**రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ**

**పటిష్ట భద్రత నిఘా కోసం నాలుగు డ్రోన్లను ఆవిష్కరించిన మంత్రి నారాయణ: లంగర్ ఖానా ప్రారంభించిన మంత్రి**

**అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జిల్లా ఎస్పీ అజిత, మున్సిపల్ కమిషనర్ నందన్ తో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి**




నెల్లూరు (సింధూర దర్శిని) 27 జూన్ నెల్లూరు జిల్లా ; రొట్టెల పండుగ రెండో రోజు సందర్భంగా బారాషహీద్ దర్గాలో చేపట్టిన ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ శనివారం పరిశీలించారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ నుంచి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జిల్లా ఎస్పీ అజిత, మేయర్ సుజాత, మున్సిపల్ కమిషనర్ నందన్ తదితరులతో కలిసి భక్తుల భద్రత, నిఘా కోసం ఏర్పాటు చేసిన నాలుగు అత్యాధునిక డ్రోన్లను మంత్రి ప్రారంభిం చారు. అనంతరం లంగర్ ఖానాను ప్రారంభించి భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, రొట్టెల పండుగ తొలిరోజు దాదాపు 3 లక్షల మంది భక్తులు దర్గాను సందర్శించగా, రెండో రోజు 4 నుంచి 5 లక్షల మంది వరకు, ప్రధాన ఘట్టం జరిగే ఆదివారం 6 నుంచి 7 లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. శనివారం అర్ధరాత్రి గంధ మహోత్సవం, ఆదివారం రొట్టెల పండుగ ప్రధాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నాలుగు అత్యాధునిక డ్రోన్లను వినియోగంలోకి తీసుకువచ్చామని, రాత్రి వేళల్లో కూడా స్పష్టమైన దృశ్యాలను అందించే ఈ డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వైలెన్స్ నిర్వహిస్తున్నామని చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీటీవీ కెమెరాల ద్వారా దర్గా పరిసరాలు, ఘాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులందరూ సంతృప్తి చెందేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిన తర్వాత గతంలో రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేసిన మంత్రి, ఈసారి ప్రభుత్వం మరో రూ.5 కోట్లు కేటాయించిందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు నిధులతో కలిపి రూ.10 కోట్ల వ్యయంతో భారీ ప్రార్థనా మందిరం నిర్మిస్తున్నామని, వచ్చే రొట్టెల పండుగ నాటికి అది అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అలాగే కసుమూరు దర్గా సహా ఇతర ఆధ్యాత్మిక కేంద్రాలను అనుసంధానిస్తూ ప్రత్యేక టూరిజం సర్క్యూట్ ఏర్పాటుఅంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, గత రెండు రోజులుగా జరుగుతున్న రొట్టెల పండుగలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశామని తెలిపారు. చైన్‌స్నాచింగ్, పిక్ పాకెటింగ్, మిస్సింగ్ కేసులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. 12 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలకు ఆర్ఎఫ్ఐడి సమాచార ట్యాగ్‌లు అందజేస్తున్నామని, వాటిలో తల్లిదండ్రుల వివరాలు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ సాంకేతికత ద్వారా శనివారం మధ్యాహ్నం వరకు తప్పిపోయిన సుమారు 45మంది పిల్లలను గుర్తించి సురక్షితంగా తల్లి దండ్రులకు అప్పగించినట్లు వెల్లడించారు. దర్గా పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, త్రాగునీరు, అన్నదానం, వైద్య సేవలు సహా అన్ని వసతులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భక్తులు వాహనాల్లో ఓవర్‌లోడ్ ప్రయాణాలు చేయకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ నెల 30వ తేదీ వరకు రొట్టెల పండుగ కొనసాగనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అబ్దుల్ అజీజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పిలు దీక్ష, సౌజన్య, పోలీస్, కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం: మంత్రి నారాయణ

**సిటీ నియోజకవర్గంలో రెండేళ్లలో నాలుగున్నర కోట్ల భారీ సాయం - పేదలకు సీఎం సహాయ నిధి కొండంత అండ**

**ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఆగని సాయం - 56 మందికి 50 లక్షల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి నారాయణ**



నెల్లూరు( సింధూర దర్శిని) 27 జూన్ నెల్లూరు జిల్లా ; ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారని, సీఎంఆర్ఎఫ్ అనేది పేదల పాలిట సంజీవిని గా పనిచేస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 56మంది లబ్ధిదారులకు 50,34, 141 రూపాయల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి నారాయణ చేతులమీదుగా క్యాంపు కార్యాలయం లో శనివారం పంపిణీ చేశారు. గత రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో 489 మందికి 4,55,33,833 రూపాయల విలువైన చెక్కులను అందజేసి ఆదుకున్నామని మంత్రి వెల్లడించారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా నారాయణ మెడికల్ కాలేజ్ యాజమాన్యం ప్రారంభించిన నారాయణ నేత్రజ్యోతి, దంత సురక్ష ద్వారా కేవలం 4 నెలల్లోనే 10 వేల మందికి పైగా వైద్య పరీక్షలు చేసి, ఆరు వేల మందికి ఉచితంగా కంటి అద్దాలు, మరో ఐదు వేల మందికి దంత పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను డిసెంబర్ కల్లా వంద శాతం పూర్తి చేస్తామని తెలిపారు. చండీఘర్ తరహాలో నెల్లూరుని గ్రీన్ సిటీ చేస్తానన్నారు. ప్రభుత్వ హైస్కూల్స్ ని అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేస్తున్నామన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు విమర్శలు చేస్తున్నారని, సద్విమర్శలు చేస్తే స్వీకరించి సరిచేసుకుంటామన్నారు. ప్రతీది రాజకీయం చేసి లబ్ధి పొందాలని చూడటం సరికాదని హితవు పలికారు. వైసీపీ నేతలు తీరు మార్చుకోకపోతే జన ఛీత్కారానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, టీడీపీ నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు కార్పొరేటర్లు కర్తం ప్రతాప్ రెడ్డి, పొట్లూరి రామకృష్ణ, డివిజన్ ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు

**12 గ్రాముల ఎన్ డి ఎం ఏ, 120 గ్రాముల గంజాయి స్వాధీనం**

**యువతను మత్తు బారిన పడేస్తున్న వారిపై ఉక్కుపాదం**

**జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల**

నెల్లూరు( సింధూర దర్శిని) 27 జూన్ నెల్లూరు జిల్లా; జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాల నిర్మూలనకు జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ సౌజన్య సూచనలతో నెల్లూరు టౌన్ ఏఎస్పీ దీక్ష పర్యవేక్షణలో వేదాయపాలెం పోలీసులు విజయవంతమైన దాడి నిర్వహించి ముగ్గురు డ్రగ్స్ విక్రేతలను అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు నెల్లూరు రూరల్ మండలం సత్యనారాయణపురంలోని ఓ అద్దె ఇంటిపై వేదాయపాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, రెవెన్యూ అధికారులు, వీఆర్ఓల సమక్షంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 12 గ్రాముల ఎండి ఎంఏ, 120 గ్రాముల గంజాయి, గంజాయి వినియోగానికి ఉపయోగించే ప్లాస్టిక్ బాంగ్, ఓ సి బి రోలింగ్ పేపర్లు, డిజిటల్ వెయింగ్ మెషిన్, అలాగే నగదు లావాదేవీలకు ఉపయోగించిన మూడు స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాల విలువ సుమారు రూ.25,200/- గా అంచనా వేశారు. ఈ మేరకు వేదాయపాలెం పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.165/2026 కింద ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, యువత భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్ ముఠాలపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల స్పష్టం చేశారు. ఈ కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన వేదాయపాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, ఏఎస్ఐ మణి, హెడ్ కానిస్టేబుళ్లు సాగర్, ఆనంద్ మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# పల్స్ పోలియో పై అవగాహన ర్యాలీ



తిరుపతి (సింధూర దర్శిని) 27 జూన్ తిరుపతి జిల్లా ; ఈనెల 28, 29, 30 తేదీలలో జరిగే పల్స్ పోలియోహ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వీ.బాలకృష్ణ నాయక్ మరియు రాష్ట్ర ఎన్ వి బి డి సీ పి విభాగం యొక్క డిప్యూటీ డైరెక్టర్ మరియుతిరుపతి జిల్లా పల్స్ పోలియో కార్యక్రమ పరిశీలకులు ఏటి రామనాథ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో తిరుపతి జిల్లా పరిశీలకులు రామనాథ రావు మాట్లాడుతూ ఆదివారం జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ ఆదివారం నాడు జిల్లా వ్యాప్తంగా 1937 పోలియో చుక్కల కేంద్రాలలో పోలియో చుక్కలు వేస్తారని, సోమ మంగళవారాల్లో సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ సాధారణ టీకాలతో పాటు అదనంగా రెండు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ప్రయాణంలో ఉన్నా,ఆసుపత్రిలో ఉన్నా, సమీపంలోని పోలియో చుక్కల కేంద్రానికి వెళ్లి రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ భాగస్వాములై పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. ఈ ర్యాలీ డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి ఎస్వీ మెడికల్ కాలేజీ వరకు" నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు" " పోలియో చుక్కలు వేయించండి -పోలియో వ్యాధిని నిర్మూలించండి", " రెండు పోలియో చుక్కలు-బిడ్డకు పోలియో వ్యాధి నుండి రక్షణ" లాంటి నినాదాలతో కొనసాగింది. అనంతరం ఎస్వీ మెడికల్ కాలేజీ వద్ద మానవహారం ఏర్పాటు చేసి పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ ర్యాలీలో డి ఐ ఓ డాక్టర్ శాంతకుమారి, డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రోగ్రాం ఆఫీసర్లు, కార్యాలయం సిబ్బంది, పద్మావతి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఆరోగ్య కార్యకర్తలు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మా దర్శి ప్రాంతాన్ని సిరులు పండే ప్రాంతంగా ఏర్పాటు: సీఎం చంద్రబాబు

దర్శికి జల ధార అందించే జీవనాడి వెలుగొండ మనకు అందించడం సీఎం చంద్రబాబు నాయుడు కి మన ప్రాంత ప్రజానికం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలుతెలియజేద్దాం

వెలుగొండ ప్రాజెక్టు త్వరలో ఈ ప్రాంత ప్రజలకు అంకితం చేస్తున్న సీఎం చంద్రబాబు కి దర్శి ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ.



దోర్నాల సింధూరదర్శిని: మా దర్శి నియోజకవర్గానికి కరువు కోరల నుండి కాపాడేందుకు సాగు తాగునీటి కష్టాలు తీర్చే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తున్న జలదాత గౌరవ మాన్యశ్రీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి దర్శి ప్రాంత ప్రజానీకం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఎర్రగొండపాలెం నియోజకవర్గం, గంటవాని పల్లెకు విచ్చేసిన సీఎం చంద్రబాబుకు దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్వాగతం పలికి ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దర్శి నియోజకవర్గంలోని దొనకొండ, కురిచేడు మండలాలలో భూగర్భ జలాలు ఒప్పొంగేందుకు, తాగు, సాగునీటి అవసరాలు తీర్చే వెలుగొండ ప్రాజెక్టు జూలై 31 నాటికి పూర్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి గారు ప్రకటించడం మనందరికీ ఎంతో శుభవార్త. కరువు కోరల్లో వలసలు వెళుతున్న దొనకొండ, కురిచేడు మండలాల రైతాంగానికి ప్రజలకు నిరుద్యోగ యువతకు వెలుగొండ జీవధారగా రూపొందుతుంది. ఆనాడు స్వర్గీయ ఎన్టీ రామారావు కన్న కలలను నిజం చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడుకి మన ప్రాంత ప్రజానీకం తరపున జేజేలు పలుకుదాం. రైతుల కోసం, రైతుల అభ్యున్నతి కోసం వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలన్న సంకల్పంతో నిర్వాసితులకు నష్టపరిహారం అందించి ప్రాజెక్టును రైతును అంకితం చేస్తున్న సందర్భంగా మనకెంతో ఆనందంగా ఉంది. దొనకొండ, కురిచేడు, దర్శి మండలాలలో భూగర్భ జలాలు పెరిగి పండ్ల తోటలకు ఎంతో మేలు చేకూర్చే వెలుగొండ ప్రాజెక్టు ఒక వరంగా చెప్పవచ్చు. అంతేగాక తాగునీటి అవసరాలకు వెలుగొండ ఎంతో మేలు చేస్తుంది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెండేళ్లలో వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేయడం ఎంతో గర్వంగా ఉంది. గత ఐదేళ్ల వైసిపి వెలుగొండను నిర్లక్ష్యం చేసింది మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్ప బలంతో గౌరవ నీటిపారుదల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు ప్రాజెక్టు వద్దే ఉండి రాత్రనకా, పగలనకా పనులు చేపిస్తూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రాజెక్టును అందించడం పనిచేసే ప్రభుత్వంలో పని చేసే నాయకులు ఉంటే ఎలా ఉంటుందని నిరూపించారు. మరొకసారి గౌరవ ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి కి, జిల్లా మంత్రులు డోలాబాల వీరాంజనేయ స్వామికి, గొట్టిపాటి రవికుమార్ కి వెలుగొండను రైతులకు అంకితం చేస్తున్న సందర్భంగా వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటర్ల జాబితా సవరణపై ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ అవగాహన



వినుకొండ, సింధూరదర్శిని: నియోజకవర్గం ఈపూరు మండలం అంగళూరు గ్రామంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై శనివారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్,శ్రీ జీవి ఆంజనేయులు గారు స్వయంగా వెళ్లారు బూత్ స్థాయి ఏజెంట్లు బూత్ స్థాయి అధికారులతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తప్పుల సవరణలపై ప్రజలకు ఆయన ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా చూడాలని, జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా సవరణ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు, బూత్ ఏజెంట్లతో చీఫ్ విప్ జీవీ గారు దిశా నిర్దేశం చేశారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేమవరం గ్రామంలో మన ఊరి మన జెండా


మాచవరం జూన్ 27 సింధూరదర్శిని: మన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆదేశాలతో పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షుడు ఏలూరి శశి కుమార్ సూచనలతో పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరం గ్రామంలో శనివారం మన ఊరి మన జెండా కార్యక్రమం జరిగింది.

వేమవరం గ్రామంలో బస్టాండ్ సెంటర్లో బిజెపి జెండాను మాచవరం మండలం బిజెపి అధ్యక్షుడు పెరుగు రామయ్య జెండాను ఆవిష్కరణ చేయడమైనది. ఈ కార్యక్రమానికి మాచవరం మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి షేక్ సైదా మరియు కె.కోటేశ్వరరావు, అందే నరసింహారావు, కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొని ఈ కార్యక్రమము విజయవంత చేశారు.

## ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 23 అర్జీలు



నరసరావు పేట, జూన్ 27 సింధూరదర్శిని: శనివారం ఉదయం స్థానిక కలెక్టేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీలు మరియు దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 23 ఫిర్యాదులు అందాయి. అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సంజనా సింహా అధికారులను ఆదేశించారు. అర్జీదారులను సంబంధిత అధికారులు నేరుగా సంప్రదించి సమస్యలను పరిష్కరించాలన్నారు.
ఉపాధి అవకాశాలు కోరుతూ మరియు ఇతర వ్యక్తిగత సమస్యలతో వచ్చిన దివ్యాంగుల అర్జీలను స్వయంగా వారి వద్దకే వెళ్లి స్వీకరించారు. దివ్యాంగులు స్వయం ఉపాధి అవకాశాలు పొందేలా శిక్షణ ఇవ్వాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో అద్దెయ్య, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే జూలకంటి ఆకస్మిత తనిఖీలు..!

మాచర్ల, సింధూరదర్శిని: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో ఉన్న మౌళిక వసతులను, సదుపాయాలను తనిఖీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో సగం పనులు చేసి, వదిలేసిన పాఠశాల అదనపు తరగతి గదులను పరిశీలించారు. పూర్తి చేయడానికి అవసరమైన నిధులు గురించి ప్రిన్సిపల్ ను అడిగి ఆరా తీశారు. అనంతరం విద్యార్థులకు అందించే నూతన పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి అంశాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జూలకంటి వెంకటరెడ్డి, గోగుల వెంకటరామిరెడ్డి, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, బోయ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలియో ఆదివారం జయప్రదం కోరుతూ ప్రదర్శన




క్రోసూరు సింధూరదర్శిని: పోలియో ఆదివారం కార్యక్రమం జయప్రదం కోరుతూ శనివారం పల్నాడు జిల్లా క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు అంటూ నినాదాలు ఇచ్చారు. క్రోసూరు మండల వ్యాప్తంగా 21 పోలియో బూత్ లను ఏర్పాటు చేస్తున్నట్లు వైద్య అధికారులు రవికుమార్ అనిల్ కుమార్ లు తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, సూపర్వైజర్ శివుడు, స్టాఫ్ నర్స్ రాజ్యలక్ష్మి, ఫార్మసిస్ట్ ఫాతిమా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్సై ఆర్ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన మాచవరం తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు



మాచవరం జూన్ 27 సింధూరదర్శిని:పల్నాడు జిల్లా మాచవరం మండల తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు మండల పరిధిలోని మాచవరం, పిల్లుట్ల మరియు మల్లవోలు గ్రామాలలో జరుగుతున్న SIR [Special Intensive Revision] కార్యక్రమాన్ని శనివారం పరిశీలించి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు SIR కార్యక్రమాన్ని పారదర్శకంగా పూర్తి చేయాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం మన బాధ్యత. ప్రజలు కూడా దీూాలకు సహకరించి తమ వివరాలు సరిచూసుకోవాలి" అని తెలిపారు. ఈ తనిఖీల్లో సంబంధిత దీూాలు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## పిడుగురాళ్ల ప్రభుత్వ బోధనాసుపత్రి చీఫ్ ఫార్మసీ ఆఫీసర్‌గా కోటేశ్వరరావు



మాచవరం జూన్ 27 సింధూరదర్శిని: పల్నాడు జిల్లా పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాల బోధనాస్పత్రి చీఫ్ ఫార్మసీ ఆఫీసర్‌గా గుదె కోటేశ్వరరావు (స్వగ్రామం మాచవరం మండలం కొత్తపాలెం గ్రామం) శనివారం బాధ్యతలు స్వీకరించారు. బోధనాస్పత్రి సూపరింటెండ్ డాక్టర్ గౌరీకి బదిలీ ఉత్తర్వులు అందజేసిన కోటేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఒంగోలు ప్రభుత్వాసుపత్రి సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న కోటేశ్వరరావు పదోన్నతిపై పిడుగురాళ్ల ప్రభుత్వ బోధనాస్పత్రికి బదిలీ అయ్యారు. పిడుగురాళ్ల పట్టణానికి చెందిన గుదె కోటేశ్వరరావు ఫార్మసీ యూనియన్ పరంగా రాష్ట్ర ఫార్మసీ ఉద్యోగులకు ఆయన చేసిన కృషి అభినందనీయం. రాబోయే రోజుల్లో పల్నాడు ప్రాంతంలోని అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రి అయిన పిడుగురాళ్ల జిజిహెచ్ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తారని తోటి ఉద్యోగులు ఆకాంక్షించారు. ఫార్మసీ ఉద్యోగుల అభ్యున్నతికి పాటుపడతారని ఆసుపత్రి సూపర్నెంట్ గౌరీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ విజయలక్ష్మి, లక్ష్మీ కుమారి, ఫార్మసీ ఆఫీసర్ ముంజంపల్లి శివకుమార్, కొత్తపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియాలో రూ.40 వేలు స్విట్జర్లాండ్‌లో రూ.7లక్షల జీతం ఎంత మిగులుతుంది?

-భారత్, స్విట్జర్లాండ్‌లో జీతం, ఖర్చులను పోలుస్తూ వీడియో
-ఇండియా-డచ్ జంట చేసిన వీడియో వైరల్
-భారత్‌లో రూ.20 వేలకు అద్దెకు ఇల్లు
-అదే  ఇంటికి స్విట్జర్లాండ్‌లో రూ.2 లక్షలు
-ఇలాగే కిరాణా, బీమా, రవాణా ఖర్చుల పోలిక




నెలకు రూ.7 లక్షల జీతం వస్తే జీవితం సెట్ అయిపోతుందని చాలా మంది భావిస్తారు. కానీ, అంత వేతనం వచ్చినా చేతిలో ఎంత మిగులుతుందన్నదే అసలు ప్రశ్న అని ఓ డచ్-ఇండియన్ జంట చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చాంటల్, గురు అనే దంపతులు భారత్‌లో నెలకు రూ.40 వేల జీతం, స్విట్జర్లాండ్‌లో దాదాపు రూ.7 లక్షల వేతనం పొందే వారి నెలవారీ ఖర్చులను పోలుస్తూ వీడియో రూపొందించారు. జీతాన్ని మాత్రమే చూసి నిర్ణయం తీసుకోవద్దని, జీవన వ్యయం కూడా అంతే ముఖ్యమని అందులో వివరించారు. వీరి లెక్కల ప్రకారం భారత్‌లో నెలకు రూ.20వేల అద్దె చెల్లించే ఇంటికి, స్విట్జర్లాండ్‌లో దాదాపు రూ.2లక్షలు ఖర్చు చేయాల్సి వస్తుంది. అలాగే కిరాణా సరకులకు రూ.8 వేల బదులు రూ.80 వేలు, ఆరోగ్య బీమాకు రూ.500 బదులు రూ.50 వేలు, ప్రజా రవాణాకు రూ.2 వేల బదులు రూ.12 వేలు, పిల్లల సంరక్షణకు రూ.5 వేల బదులు రూ.1.5 లక్షలు ఖర్చవుతాయని వీడియోలో వివరించారు. ఈ వీడియోకు నెటిజన్ల నుంచి భారీ స్పందన వచ్చింది. "ఎక్కువ జీతం వచ్చినంత మాత్రాన భారీగా డబ్బు మిగులుతుందని అనుకోవడం తప్పు" అని కొందరు వ్యాఖ్యానించారు. మరికొందరు రోడ్లు, గాలి నాణ్యత, భద్రత, వైద్య సేవలు, జీవన ప్రమాణాలను కూడా పోల్చాలని సూచించారు. దీనికి స్పందించిన చాంటల్, గురు.. ప్రస్తుతం తాము కేవలం ఆర్థిక అంశాలనే పోల్చామన్నారు. జీవన ప్రమాణాలపై కూడా భవిష్యత్‌లో వీడియోలు చేస్తామని తెలిపారు. మొత్తంగా జీతం కంటే నెలాఖరులో చేతిలో ఎంత మిగులుతుందన్నదే అసలు ఆర్థిక స్థితిని నిర్ణయిస్తుందని వారి వీడియో చర్చకు దారి తీసింది.

# గే డేటింగ్ యాప్‌లో చాటింగ్.. డెలివరీ బాయ్‌కి నరకం చూపిన కిడ్నాపర్లు!

గే డేటింగ్ యాప్ ద్వారా యువకులను లక్ష్యంగా చేసుకుంటున్న ముఠా - నాగ్‌పూర్‌లో డెలివరీ బాయ్‌ను కిడ్నాప్ చేసి దోపిడీ

బాధితుడి స్నేహితుల నుంచి బలవంతంగా రూ.90 వేలు వసూలు - కేసు నమోదు చేసిన పోలీసులు.. ఐదుగురు నిందితుల అరెస్ట్




ఆన్‌లైన్ డేటింగ్ యాప్‌లు యువతకు కొత్త స్నేహాలను పరిచయం చేయడమే కాదు, కొన్నిసార్లు ఊహించని ప్రమాదాల్లోకి నెడుతున్నాయనడానికి ఈ ఘటనే నిదర్శనం. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో గే డేటింగ్ యాప్ ద్వారా పరిచయమైన ఓ వ్యక్తిని నమ్మి భయానక అనుభవాన్ని ఎదుర్కొన్నాడు ఓ డెలివరీ బాయ్. అతడిని ఓ ముఠా పక్కా ప్రణాళికతో కిడ్నాప్ చేసి, రూ. 90 వేలు దోచుకున్న ఉదంతం తీవ్ర కలకలం రేపుతోంది. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు, చాకచక్యంగా వ్యవహరించి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగ్‌పూర్ నగరానికి చెందిన ఓ యువకుడు ఓ ప్రముఖ సంస్థలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఖాళీ సమయంలో గే డేటింగ్ యాప్‌లో చురుగ్గా ఉండేవాడు. ఈ క్రమంలోనే అతనికి నిందితుల ముఠాలోని ఒక వ్యక్తితో పరిచయం ఏర్పడింది. కొద్దిరోజుల పాటు ఇద్దరూ యాప్‌లో తరచూ చాటింగ్ చేసుకున్నారు. మాటలు కలిశాక ఒకరి వివరాలు మరొకరు పంచుకున్నారు. ఒకరిపై ఒకరికి నమ్మకం కుదిరిందని భావించిన తర్వాత నేరుగా కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. అయితే, ఆ పరిచయం వెనుక ఓ పెద్ద కుట్ర దాగి ఉందని ఆ డెలివరీ బాయ్ ఊహించలేకపోయాడు.

**లిఫ్ట్ అడిగి.. కిడ్నాప్ చేసి**

ఈ నెల 22న అర్ధరాత్రి ఆ డెలివరీ బాయ్ తన రోజువారీ పని ముగించుకుని స్కూటీపై ఇంటికి బయలుదేరాడు. నాగ్‌పూర్‌లోని మాంకాపూర్ చౌక్ వద్దకు రాగానే, ఓ వ్యక్తి అతనికి ఎదురుగా వచ్చి లిఫ్ట్ అడిగాడు. అనుమానం రాని ఆ యువకుడు అతడిని స్కూటీపై ఎక్కించుకున్నాడు. అయితే, కొంత దూరం ప్రయాణించగానే, మరో నలుగురు వ్యక్తులు ఒక్కసారిగా స్కూటీని అడ్డగించారు. ఏం జరుగుతోందో తెలుసుకునేలోపే, ఆ ఐదుగురు కలిసి డెలివరీ బాయ్‌పై దాడి చేసి, బలవంతంగా అతడిని కిడ్నాప్ చేసి ఓ కారులో ఎక్కించారు.

**డబ్బుల కోసం బెదిరింపులు**

కిడ్నాప్ చేసిన తర్వాత ఆ ముఠా సభ్యులు బాధితుడిని ఓ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ అతడిని తీవ్రంగా బెదిరించి, అతని వద్ద ఉన్న స్కూటీ తాళాలు, మొబైల్ ఫోన్, ఏటీఎం కార్డును లాక్కున్నారు. డబ్బులు ఇవ్వకపోతే ప్రాణాలు తీస్తామని హెచ్చరించారు. దీంతో భయపడిపోయిన ఆ యువకుడు, తన స్నేహితులకు, తెలిసినవారికి ఫోన్ చేసి, తన అకౌంట్‌కు డబ్బులు పంపాలని వేడుకున్నాడు. అలా పలువురి నుంచి అతని బ్యాంక్ అకౌంట్‌లో మొత్తం రూ.90,000 జమ అయ్యాయి. ఆ తర్వాత నిందితులు అతని ఏటీఎం కార్డును ఉపయోగించి వివిధ ప్రాంతాల్లోని ఏటీఎంల నుంచి ఆ డబ్బు మొత్తాన్ని విత్‌డ్రా చేసుకున్నారు. అనంతరం బాధితుడిని వదిలేసి పరారయ్యారు.

**సీసీటీవీ ఫుటేజ్‌తో చిక్కిన ముఠా**

ఈ భయానక అనుభవం నుంచి తేరుకున్న బాధితుడు వెంటనే పోలీసులను ఆశ్రయించి, జరిగినదంతా వివరించి ఫిర్యాదు చేశాడు. కేసును తీవ్రంగా పరిగణించిన పోలీసులు, వెంటనే మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఘటన జరిగిన మాంకాపూర్ చౌక్‌తో పాటు నిందితులు ప్రయాణించిన మార్గంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ఫుటేజ్ ఆధారంగా నిందితుల కదలికలను గుర్తించి, ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం వారు పోలీసు కస్టడీలో ఉన్నారు. గతంలో కూడా వీరు ఇదే తరహాలో డేటింగ్ యాప్‌ల ద్వారా పరిచయాలు పెంచుకుని నేరాలకు పాల్పడ్డారా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# అమరావతిలో పేర్ని నాని తదితర వైసీపీ నేతలపై కోడిగుడ్లతో దాడి

**అమరావతి భూములను పరిశీలించేందుకు వెళ్లిన వైసీపీ నేతలు**

**గో బ్యాక్ వైసీపీ అంటూ కూటమి సానుభూతిపరులు, రైతుల అడ్డగింత**

**లేళ్ల అప్పిరెడ్డి వాహనంపై రాళ్లు రువ్విన రైతులు**



అమరావతి, సింధూరదర్శిని: రాజధాని అమరావతి ప్రాంతంలో వైసీపీ సీఆర్‌డీఏ పరిరక్షణ బృందం పర్యటన ఉద్రిక్తతకు దారితీసింది. తాడేపల్లి మండలం ఉండవల్లి సెంటర్ వద్ద వైసీపీ నేతలు పేర్ని నాని, అంబటి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు రాజధాని భూములను పరిశీలించేందుకు వెళుతుండగా కూటమి సానుభూతిపరులు, రాజధాని రైతులు వారిని అడ్డుకున్నారు. 'గో బ్యాక్ వైసీపీ' అంటూ నినాదాలు చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో వైసీపీ నేతలపై కోడిగుడ్లు కూడా విసిరారు. లేళ్ల అప్పిరెడ్డి ప్రయాణిస్తున్న కారుపై రాళ్లు రువ్వడంతో వాహనం దెబ్బతిన్నట్లు సమాచారం. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు జోక్యం చేసుకున్నా ఉద్రిక్తత కొనసాగింది. పోలీసులపై కూడా రాళ్లు విసిరినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో పలువురు పోలీసు సిబ్బంది గాయపడ్డారు. ఉండవల్లి ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# అయోధ్య విరాళాల వివాదం...



కెమిస్ట్రీ లెక్చరర్ నుంచి రామాలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి వరకు.. చంపత్ రాయ్ ప్రస్థానం!
విరాళాల గోల్‌మాల్ ఆరోపణలతో చంపత్ రాయ్ రాజీనామా
రామ మందిర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి వైదొలగిన వైనం
డిగ్రీ కాలేజీలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా ప్రస్థానం ప్రారంభం
ఎమర్జెన్సీ సమయంలోఅరెస్టు.. 18 నెలల పాటు జైలు జీవితం

అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగంపై వస్తున్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ ఆయన తన పదవి నుంచి తప్పుకున్నారు. విరాళాల రూపంలో అందిన నిధులను పక్కదారి పట్టించారనే ఆరోపణలపై ఉత్తరప్రదేశ్ పోలీసులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో భాగంగా చంపత్ రాయ్ మాజీ సహాయకుడితో సహా మొత్తం ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్టులు జరిగిన మరుసటి రోజే చంపత్ రాయ్, అనిల్ మిశ్రా తమ పదవుల నుంచి వైదొలగడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్‌లో వీరిద్దరి పేర్లు లేకపోవడం గమనార్హం. రామమందిర ఉద్యమంలో చంపత్ రాయ్ దశాబ్దాలుగా క్రియాశీలక పాత్ర పోషించారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన న్యాయపోరాటం నుంచి భూమి పూజ, ప్రాణప్రతిష్ఠ వరకు అన్ని వ్యవహారాలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. మందిర నిర్మాణ సమయంలో ట్రస్ట్ కార్యకలాపాల్లో అత్యంత కీలక వ్యక్తిగా వ్యవహరించారు. ఈ వివాదంపై ఆరెస్సెస్, వీహెచ్‌పీ వర్గాల నుంచి ఒత్తిడి రావడంతోనే వారు రాజీనామాలు చేసినట్లు తెలుస్తోంది. చంపత్ రాయ్ 2020లో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆయన ప్రస్థానం బిజ్నోర్‌లోని ధాంపూర్‌లో గల ఆర్ఎస్ఎం డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్రం అధ్యాపకుడిగా ప్రారంభమైంది. 1977లో ఎమర్జెన్సీ సమయంలో ఆరెస్సెస్ తరఫున కళాశాలలో ఉపన్యసిస్తున్న తరుణంలో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఆ సమయంలో ఆయన 18 నెలల పాటు జైలు శిక్ష అనుభవించారు. అనంతరం 1980లో బోధన వృత్తిని విడిచిపెట్టి విశ్వహిందూ పరిషత్‌లో చేరారు. అశోక్ సింఘాల్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరుగాంచిన చంపత్ రాయ్, అవధ్ ప్రాంతంలో రామజన్మభూమి ఉద్యమం బాధ్యతలను భుజానికెత్తుకున్నారు. ఆగ్రా, డెహ్రాడూన్, హరిద్వార్ ప్రాంతాల్లో ఆరెస్సెస్ నెట్‌వర్క్‌ను పటిష్ఠం చేయడంలో కీలక పాత్ర పోషించారు. 1980, 90వ దశకాల్లో ఆయనతో కలిసి పనిచేసిన వారు చంపత్ రాయ్‌ను 'అయోధ్య విజ్ఞాన సర్వస్వం'గా అభివర్ణిస్తారు. వివిధ తరాలకు చెందిన బీజేపీ అగ్రనేతలతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో కరసేవకుడిగా ఆయన ఘటనాస్థలిలోనే ఉన్నారు. ఈ ఉదంతానికి సంబంధించి సీబీఐ దాఖలు చేసిన నేరపూరిత కుట్ర అభియోగపత్రంలో ఆయన పేరును కూడా చేర్చారు. సుమారు మూడు దశాబ్దాల సుదీర్ఘ విచారణ అనంతరం, 2020లో లక్నో కోర్టు ఆయనతో పాటు ఇతర కరసేవకులను నిర్దోషులుగా ప్రకటించింది. ఆ తర్వాతే ఆయన అయోధ్య రామమందిర నిర్మాణ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 2020 ఆగస్టు 5న జరిగిన భూమి పూజ నుంచి 2024 జనవరి 22న జరిగిన ప్రాణప్రతిష్ఠ వేడుక వరకు చంపత్ రాయ్ అన్నింటా కీలకంగా వ్యవహరించారు. 2021లో ఆయన 'నిధి సమర్పణ్ అభియాన్' బాధ్యతలు స్వీకరించి, ఆలయ నిర్మాణం కోసం రూ. 2,000 కోట్లకు పైగా విరాళాలను సేకరించారు. మందిర ప్రతిష్ఠాపన జరిగిన అనంతరం, ఈ విరాళాలు పక్కదారి పట్టాయంటూ ఆరోపణలు రావడం ఇప్పుడు సంచలనంగా మారింది.

# ఏపీకి తమిళనాడు సీఎం విజయ్?

-కాకినాడ హోర్డింగ్ వెనుక అసలు కథేంటి?
-తమిళనాడు సీఎం విజయ్ ఏపీకి వస్తున్నారంటూ ప్రచారం
-కాకినాడలోని ఓ కాలేజీ వద్ద వెలసిన స్వాగత హోర్డింగ్
-సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో
-పర్యటనపై అటు సీఎంవో, ఇటు కాలేజీ నుంచి లేని స్పష్టత
-ఇది కాలేజీ మార్కెటింగ్ స్ట్రాటజీ కావచ్చని అనుమానాలు




అమరావతి, సింధూరదర్శిని: తమిళనాడు ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు విజయ్ ఏపీ పర్యటనకు రాబోతున్నారా? కాకినాడలోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాల కార్యక్రమానికి ఆయన హాజరుకానున్నారా? ప్రస్తుతం సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చ ఇది. విజయ్‌కు స్వాగతం పలుకుతూ కాకినాడలో ఏర్పాటు చేసిన ఓ హోర్డింగ్ వీడియో గత రెండు రోజులుగా ఇంటర్నెట్‌లో విపరీతంగా చక్కర్లు కొడుతోంది. అయితే, ఈ పర్యటనపై అధికారికంగా ఎలాంటి ప్రకటనా వెలువడకపోవడంతో ఇందులో నిజమెంత అనే దానిపై తీవ్ర గందరగోళం నెలకొంది.

**సోషల్ మీడియాలో వైరల్ వీడియో**

గత రెండు రోజులుగా 12 సెకన్ల నిడివి ఉన్న ఓ వీడియో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వైరల్ అవుతోంది. "తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను ఆహ్వానిస్తున్నాము" అంటూ కాకినాడ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పేరుతో ఈ హోర్డింగ్ ఉంది. ఆ హోర్డింగ్ పరిసరాల్లో ఉన్న దుకాణాల పేర్లు తెలుగులో ఉండటంతో ఇది కచ్చితంగా ఏపీలోనిదేనని నెటిజన్లు నిర్ధారించుకుంటున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ తొలిసారి ఏపీకి వస్తున్నారంటూ ఆయన అభిమానులు, నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. దీంతో ఈ విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**అధికారిక ప్రకటన ఏదీ?**

ఈ వీడియో వైరల్ కావడంతో విజయ్ నిజంగానే కాకినాడ వస్తున్నారా? అనే చర్చ జోరుగా సాగుతోంది. అయితే, ఈ పర్యటన గురించి తమిళనాడు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) నుంచి గానీ, సదరు కళాశాల యాజమాన్యం నుంచి గానీ ఇంతవరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. సాధారణంగా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి పర్యటన ఖరారైతే, కొన్ని రోజుల ముందే అధికారిక షెడ్యూల్ విడుదలవుతుంది. కానీ, విజయ్ పర్యటన విషయంలో అలాంటి సమాచారం ఏదీ లేకపోవడంతో ఇది కేవలం ప్రచారమేనా అనే అనుమానాలు బలపడుతున్నాయి. ఇది కేవలం కళాశాల ప్రచారం కోసం అనుసరిస్తున్న మార్కెటింగ్ వ్యూహంలో భాగమేమోనని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

**ఏపీలో విజయ్‌కు మంచి ఫాలోయింగ్**

నటుడిగా విజయ్‌కు ఏపీలో కూడా బలమైన అభిమాన గణం ఉంది. ఆయన సినిమాలు ఇక్కడ భారీ వసూళ్లను సాధిస్తుంటాయి. ఆయన సీఎం అయినప్పుడు కూడా ఏపీలోని పలు ప్రాంతాల్లో అభిమానులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన ఏపీకి వస్తున్నారనే వార్త ప్రాధాన్యత సంతరించుకుంది. మొత్తం మీద సీఎం విజయ్ ఏపీ పర్యటనపై నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడాలంటే కాకినాడ 'కైట్' కళాశాల యాజమాన్యం స్పందించాల్సి ఉంది. వారి నుంచి అధికారిక ప్రకటన వెలువడితేనే ఈ ప్రచారంలో ఉన్న వాస్తవాలు బయటకు వస్తాయి.

# పిల్లలు ఎప్పుడు? 35 ఏళ్లలోపు ప్రతి జంట తెలుసుకోవాల్సిన విషయాలు!

**35 ఏళ్ల తర్వాత మహిళల్లో ఫెర్టిలిటీ తగ్గుతుందంటున్న నిపుణులు – పురుషుల్లోనూ వయసుతో వీర్య నాణ్యతపై ప్రభావం**

**ఒత్తిడి, ఊబకాయం, పీసీఓఎస్, థైరాయిడ్ వంటి సమస్యల ప్రభావం – ముందుగానే ఫెర్టిలిటీ పరీక్షలు చేయించుకోవాలని సూచన**



చదువు, ఉద్యోగం, ఆర్థిక స్థిరత్వం కోసం పెళ్లి, పిల్లలను వాయిదా వేస్తున్న వారి సంఖ్య భారత్‌లో పెరుగుతోంది. అయితే జీవనశైలి మారినా.. శరీర జీవశాస్త్రం మాత్రం మారదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా 35 ఏళ్లు దాటేలోపు ప్రతి జంట తమ సంతానోత్పత్తి సామర్థ్యం గురించి కొన్ని కీలక విషయాలు తెలుసుకోవాలని సూచిస్తున్నారు. మహిళల్లో 20ఏళ్ల వయసులోనే ఫెర్టిలిటీ అత్యధికంగా ఉంటుంది. 30 ఏళ్లు దాటిన తర్వాత క్రమంగా తగ్గడం ప్రారంభమవుతుంది. 35 ఏళ్ల తర్వాత అండాల సంఖ్య, నాణ్యత తగ్గడంతో గర్భం దాల్చే అవకాశాలు తగ్గుతాయి. గర్భధారణ సమస్యలు కూడా పెరిగే ప్రమాదం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. పురుషుల ఫెర్టిలిటీ కూడా వయసుతో ప్రభావితమవుతుందని వైద్యులు చెబుతున్నారు. వయసు పెరిగే కొద్దీ వీర్యకణాల నాణ్యత, చురుకుదనం తగ్గే అవకాశం ఉంటుంది. అందువల్ల సంతానోత్పత్తి సమస్యలను మహిళలకు మాత్రమే సంబంధించిన అంశంగా చూడకూడదని సూచిస్తున్నారు. ఇప్పటి జీవనశైలి కూడా ఫెర్టిలిటీపై ప్రభావం చూపుతోంది. అధిక ఒత్తిడి, నిద్రలేమి, ఊబకాయం, ధూమపానం, మద్యం సేవించడం, వ్యాయామం లేకపోవడం, పీసీఓఎస్, మధుమేహం, థైరాయిడ్, హార్మోన్ల సమస్యల వంటి అంశాలు సంతానోత్పత్తి సామర్థ్యాన్ని దెబ్బతీసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే 35 ఏళ్లు వచ్చేలోపు మహిళలు అండాశయ సామర్థ్యం, హార్మోన్ల పరీక్షలు చేయించుకోవడం, పురుషులు వీర్య పరీక్ష చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఇవి భవిష్యత్తును కచ్చితంగా చెప్పకపోయినా.. ముందుగానే సమస్యలను గుర్తించే అవకాశం కల్పిస్తాయని వివరిస్తున్నారు. కెరీర్, కుటుంబ జీవితం రెండింటినీ సమతుల్యం చేసుకునేందుకు ప్రస్తుతం ఎగ్ ఫ్రీజింగ్, స్పెర్మ్ ఫ్రీజింగ్ వంటి ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నప్పటికీ.. వాటిని శాశ్వత పరిష్కారంగా భావించకూడదని నిపుణులు సూచిస్తున్నారు.

# మార్కెట్లోకి 'మేడిన్ ఆంధ్ర' బంగారం.. కర్నూలులో అమ్మ కాలు ప్రారంభం

**'మేడిన్ ఆంధ్ర' పేరుతో మార్కెట్లోకి వచ్చిన బంగారం – కర్నూలు జిల్లా జొన్నగిరి గనుల నుంచి ఉత్పత్తి ప్రారంభం**

**ఏపీ మ్యాప్, 999 స్వచ్ఛత ముద్రతో 50, 100, 500 గ్రాముల బిస్కెట్లు**

**ప్రస్తుతానికి 100 కిలోల విక్రయం.. త్వరలో పూర్తిస్థాయిలో లభ్యత – దిగుమతులు తగ్గి విదేశీ మారకద్రవ్యం ఆదా అయ్యే అవకాశం**





ఏపీ ప్రజల చిరకాల స్వప్నం నిజమైంది. రాష్ట్రంలోనే వెలికితీసిన 'మేడిన్ ఆంధ్ర' బంగారం ఇప్పుడు మార్కెట్లో అందుబాటులోకి వచ్చింది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి గనుల నుంచి జియో మైసూర్ సంస్థ ఉత్పత్తి చేసిన బంగారు బిస్కెట్లను అమ్మకానికి ఉంచారు. ఈ చారిత్రక ఘట్టంతో కర్నూలు జిల్లా పేరు దేశవ్యాప్తంగా మరోసారి మార్మోగుతోంది. ప్రస్తుతం 50 గ్రాములు, 100 గ్రాములు, 500 గ్రాముల బిస్కెట్ల రూపంలో ఈ బంగారాన్ని విక్రయిస్తున్నారు. ఈ బిస్కెట్లపై ఏపీ మ్యాప్‌తో పాటుగా 'జొన్నగిరి గోల్డ్‌మైన్స్' అనే పేరును ముద్రించారు. బంగారం స్వచ్ఛతను తెలియజేసేలా '999' నంబర్‌ను కూడా వేశారు. ఇది 24 క్యారెట్ల అత్యంత స్వచ్ఛమైన బంగారమని వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం 500 గ్రాముల బిస్కెట్ విలువ సుమారు రూ.75 లక్షలకు పైనే ఉంటుందని అంచనా. ప్రస్తుతం కర్నూలులోని షరాఫ్ బజార్లో కొందరు వ్యాపారుల వద్ద ఈ బంగారు బిస్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 24న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా జియో మైసూర్–జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రాజెక్టు లాంఛనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలోనే జొన్నగిరి గనుల్లో ఉత్పత్తి అయిన తొలి బంగారాన్ని కర్నూలుకు చెందిన ప్రముఖ బంగారం వ్యాపారులు కామిశెట్టి జగదీశ్, చక్రవర్తి, శ్రీహరిమూర్తి తదితరులు కొనుగోలు చేశారు. సీఎం చేతుల మీదుగా స్వయంగా 'మేడిన్ ఆంధ్ర' బంగారం అందుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. వీరిలో ఓ వ్యాపారి ఇప్పటికే ఒక గోల్డ్ బిస్కెట్‌ను వినియోగదారుడికి విక్రయించినట్లు తెలిపారు. ప్రస్తుతం జొన్నగిరి గనుల నుంచి తొలి విడతగా 100కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేసి విక్రయించినట్లు వ్యాపారులు చెబుతున్నారు. మేడిన్ ఆంధ్ర బంగారం కొనుగోలుకు చాలామంది ఆసక్తి చూపుతున్నప్పటికీ, ప్రస్తుతానికి ఇది పరిమితంగానే మార్కెట్లో ఉంది. త్వరలోనే పూర్తిస్థాయిలో వినియోగదారులందరికీ అందుబాటులోకి తీసుకువస్తా మని ఉత్పత్తి సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. జొన్నగిరిలో బంగారం ఉత్పత్తి ప్రారంభం కావడం వల్ల విదేశాల నుంచి దిగుమతులు తగ్గుతాయని, తద్వారా మన విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే, ఈ బంగారానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి పన్ను రాయితీలు ప్రస్తుతానికి లేవని స్పష్టమైంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారానికి వర్తించే అన్ని పన్నులు, జీఎస్టీతో కలిపి ఈ బిస్కెట్లను విక్రయిస్తున్నారు. ఇక, కర్నూలులో ఒక జ్యువెలరీ క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా ముందుకు వస్తోంది. ఇది కార్యరూపం దాల్చితే, వేలాది మంది స్థానిక స్వర్ణకారులకు, ఇతర కార్మికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మొత్తం మీద జొన్నగిరి బంగారం ఉత్పత్తితో రాయలసీమ ప్రాంతంలో కొత్త పారిశ్రామిక శకం ప్రారంభమైందని చెప్పవచ్చు.

# ఫీఫా వరల్డ్ కప్‌లో చరిత్ర సృష్టించిన కేప్ వర్దె.. నాకౌట్‌లో అతి చిన్న దేశం

**సౌదీ అరేబియాతో మ్యాచ్ డ్రా చేసుకుని నాకౌట్‌కు అర్హత**

**రౌండ్ ఆఫ్ 32లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాతో తలపడనున్న కేప్ వర్దె**

**ఈ ఘనత సాధించిన అతి చిన్న దేశంగా సరికొత్త రికార్డ్**

**గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచుల్లోనూ ఓటమి లేకుండా నాకౌట్‌కు**



ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో ఓ చిన్న దేశం అద్భుతం చేసింది. తమ చరిత్రలోనే తొలిసారి ఫీఫా వరల్డ్ కప్ రౌండ్ ఆఫ్ 32కు అర్హత సాధించి కేప్ వర్దె సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. సౌదీ అరేబియాతో జరిగిన కీలకమైన గ్రూప్–హెచ్ మ్యాచ్‌ను గోల్స్ లేకుండా 'డ్రా'గా ముగించిన కేప్ వర్దె, గ్రూప్‌లో రెండో స్థానాన్ని దక్కించుకుంది. ఈ చారిత్రక విజయంతో జులై 3న మయామి స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్ లియోనెల్ మెస్సీ సారథ్యంలోని అర్జెంటీనాతో తలపడనుంది. ఫీఫా ప్రపంచకప్ నాకౌట్ దశకు చేరిన అతి చిన్న దేశంగా కేప్ వర్దె రికార్డు సృష్టించింది. గ్రూప్ దశలో కేప్ వర్దె ప్రదర్శన అద్భుతం. ఆడిన మూడు మ్యాచులనూ డ్రా చేసుకుని, మూడు పాయింట్లతో గ్రూప్‌లో రెండో స్థానంలో నిలిచింది. దీంతో మాజీ ఛాంపియన్ ఉరుగ్వే, సౌదీ అరేబియా జట్లను వెనక్కి నెట్టి నాకౌట్‌కు అర్హత సాధించింది. సౌదీతో జరిగిన మ్యాచ్‌లో కేప్ వర్దె జట్టు ఆధిపత్యం ప్రదర్శించింది. విల్లీ సెమెడో, కెవిన్ పినా వంటి ఆటగాళ్లు గోల్స్ చేయడానికి చేసిన ప్రయత్నాలు త్రుటిలో విఫలమయ్యాయి. సౌదీ గోల్ కీపర్ మహమ్మద్ అల్ ఒవైస్ అద్భుతమైన సేవ్లతో జట్టును ఆదుకున్నాడు. మ్యాచ్ ముగియడానికి 15 నిమిషాల ముందు లారోస్ దువార్టే కొట్టిన షాట్‌ను ఒవైస్ అడ్డుకోవడంతో కేప్ వర్దె ఆధిక్యం కోల్పోయింది. అయినప్పటికీ, మ్యాచ్‌ను డ్రాగా ముగించి నాకౌట్ బెర్తును ఖరారు చేసుకుంది. ఈ ఘనతతో కేప్ వర్దె మరో అరుదైన రికార్డును కూడా తన ఖాతాలో వేసుకుంది. తమ తొలి ప్రపంచకప్ గ్రూప్ దశలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా నాకౌట్‌కు చేరిన మూడో ఆఫ్రికన్ దేశంగా నిలిచింది. గతంలో మొరాకో (1986), కామెరూన్, నైజీరియా (1998, 2014) ఈ ఘనత సాధించాయి. ఇతర గ్రూపుల విషయానికొస్తే, గ్రూప్–జీలో ఈజిప్ట్‌ను ఓడించి బెల్జియం అగ్రస్థానంలో నిలిచింది. గ్రూప్–ఏలో దక్షిణాఫ్రికా రెండో స్థానం దక్కించుకుని కెనడాతో తలపడనుంది. మూడో స్థానం పొందిన జట్లలో దక్షిణ కొరియా కూడా నాకౌట్‌కు అర్హత సాధించింది.

**రౌండ్ ఆఫ్ 32కు అర్హత సాధించిన జట్లు:**

మెక్సికో, దక్షిణాఫ్రికా, స్విట్జర్లాండ్, కెనడా, బోస్నియా అండ్ హెర్జెగోవినా, బ్రెజిల్, మొరాకో, యునైటెడ్ స్టేట్స్, ఆస్ట్రేలియా, పరాగ్వే, జర్మనీ, కోట్ డి ఐవరీ, ఈక్వెడార్, నెదర్లాండ్స్, జపాన్, స్వీడన్, బెల్జియం, ఈజిప్ట్, స్పెయిన్, కేప్ వర్దె, ఫ్రాన్స్, నార్వే, సెనెగల్, అర్జెంటీనా, కొలంబియా, పోర్చుగల్, ఇంగ్లాండ్, ఘనా.

రేపటి నుంచి రౌండ్ ఆఫ్ 32 మ్యాచులు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా కేప్ వర్దె, అర్జెంటీనా మధ్య జరిగే మ్యాచ్‌పై ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ అభిమానుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.



# వరల్డ్ క్రికెట్‌లో వైభవ్ గొప్పశక్తిగా ఎదుగుతాడు: సంగక్కర

**ప్రపంచ క్రికెట్‌ను శాసించే సత్తా వైభవ్‌కు ఉందన్న సంగక్కర**

**పేరు, డబ్బు అతణ్ని ప్రభావితం చేయవని వ్యాఖ్య**

**12 ఏళ్లకే వైభవ్ ప్రతిభను గుర్తించామన్న రాజస్థాన్ డైరెక్టర్**

**అప్పుడే ఆర్చర్, సందీప్‌లను ధైర్యంగా ఎదుర్కొన్నాడని వెల్లడి**

15 ఏళ్ల వయసులోనే భారత క్రికెట్‌లో సంచలనంగా మారిన వైభవ్ సూర్యవంశీపై రాజస్థాన్ రాయల్స్ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ కుమార సంగక్కర ప్రశంసల వర్షం కురిపించాడు. భారత క్రికెట్‌తో పాటు ప్రపంచ క్రికెట్‌లోనూ అతడు గొప్ప శక్తిగా ఎదుగుతాడని ధీమా వ్యక్తం చేశాడు. చిన్న వయసులోనే అతడిలో కనిపిస్తున్న ఆత్మవిశ్వాసం, ఆటపై ఉన్న ప్రేమ అసాధారణమని కొనియాడాడు. 'స్కై స్పోర్ట్స్'తో మాట్లాడిన సంగక్కర.. క్రికెట్‌పైనే కాకుండా జీవితంలోని ఇతర విషయాలపైనా వైభవ్‌కు మంచి అవగాహన ఉందని అభిప్రాయపడ్డాడు. పేరు, డబ్బు, గుర్తింపు వంటి అంశాలు అతణ్ని ఏమాత్రం ప్రభావితం చేయవని చెప్పాడు. కుటుంబం, జట్టు నుంచి సరైన మద్దతు లభిస్తే భారత క్రికెట్, ప్రపంచ క్రికెట్‌తో పాటు ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ అతడు అగ్రస్థానానికి చేరుకుంటాడని విశ్వాసం వ్యక్తం చేశాడు. 2023లో తమ అనలిస్ట్ అక్షయ్.. 12 ఏళ్ల వైభవ్ గురించి మెసేజ్ పంపాడని సంగక్కర గుర్తుచేశాడు. మొదట అది సరదాగా అనిపించినా.. అతణ్ని ట్రయల్స్‌కు పిలిపించామని తెలిపాడు. అప్పట్లో రాజస్థాన్‌కు హెడ్ కోచ్‌గా ఉన్న రాహుల్ ద్రవిడ్‌తో కలిసి కేవలం ఐదు నిమిషాలు బ్యాటింగ్ చూసిన వెంటనే "ఈ కుర్రాణ్ని తప్పకుండా కొనాలి" అని నిర్ణయించుకున్నామని వెల్లడించాడు.

గువాహటిలో జరిగిన శిక్షణ శిబిరంలో జోఫ్రా ఆర్చర్, సందీప్ శర్మ కొత్త బంతితో బౌలింగ్ చేస్తున్న నెట్‌లో ఎవరూ బ్యాటింగ్‌కు ముందుకు రాలేదని సంగక్కర గుర్తు చేసుకున్నాడు. అయితే 14 ఏళ్ల వైభవ్ మాత్రం ధైర్యంగా బ్యాట్ పట్టుకుని బరిలోకి దిగాడన్నాడు. అతడు బంతిని బాదిన శబ్దం తుపాకీ పేలినట్లుగా వినిపించేదన్నాడు. ఆర్చర్, సందీప్‌లను ధైర్యంగా ఎదుర్కొన్నాడని తెలిపాడు. ఓ దశలో ఆర్చర్ నవ్వుకుంటూ నిలబడ్డాడని గుర్తు చేసుకున్నాడు.


# శంషాబాద్‌లో చిరుత భయానికి తెర ఊపిరి పీల్చుకున్న స్థానికులు

**శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని స్కూల్లో చిరుత పులి కలకలం**

**రంగంలోకి దిగి పాదముద్రలను పరిశీలించిన అటవీశాఖ అధికారులు**

**అవి చిరుత అడుగులు కావని, అడవి పందివని స్పష్టీకరణ**

**అధికారుల ప్రకటనతో ఊపిరి పీల్చుకున్న స్థానిక ప్రజలు**



హైదరాబాద్, సింధూరదర్శిని: శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ) పరిసరాల్లో చిరుత పులి సంచరిస్తోందన్న భయాందోళనలకు అటవీశాఖ అధికారులు తెరదించారు. పాఠశాల ఆవరణలో కనిపించిన పాదముద్రలు చిరుతవి కావని అధికారులు స్పష్టం చేయడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. శనివారం ఉదయం విమానాశ్రయ సమీపంలోని జీఎంఆర్ చిన్మయి విద్యాలయ ప్రాంగణంలో కొన్ని జంతువుల పాదముద్రలను గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు, అటవీశాఖకు సమాచారం అందించారు. దీంతో రంగారెడ్డి జిల్లా అటవీశాఖ బృందం, నెహ్రూ జూలాజికల్ పార్క్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ, "మేము క్షేత్రస్థాయిలో పాదముద్రలను నిశితంగా పరిశీలించాం. అక్కడ రెండు రకాల అడుగులు ఉన్నాయి. వాటిలో ఒకటి అడవి పందికి చెందినది కాగా, మరొకటి పిల్లి జాతికి చెందిన ఇతర జంతువుదిగా గుర్తించాం. అవి కచ్చితంగా చిరుత పులివి కావు" అని వివరించారు. విమానాశ్రయ నర్సరీ వద్ద జంతువుల కదలికలు ఉన్నాయన్న సమాచారం అందిన వెంటనే వన్యప్రాణి నిర్వహణ బృందాలతో సమన్వయం చేసుకున్నామని, తనిఖీల్లో చిరుత ఆనవాళ్లు ఎక్కడా లభించలేదని విమానాశ్రయ అధికారులు ధ్రువీకరించారు. గతంలో ఈ ప్రాంతంలో చిరుత సంచారం నమోదైన నేపథ్యంలో, తాజా ఘటనపై అధికారులు త్వరితగతిన స్పందించి వాస్తవాలను వెల్లడించడంతో ప్రజల్లో నెలకొన్న భయాందోళనలు తొలగిపోయాయి.

# సినిమా న్యూస్

## పవన్ ఓజీ.. సుజీత్ ఈసారైనా..



పవన్ కళ్యాణ్ అభిమానులను మరోసారి జోష్ నింపేలా ఓజీ 2 ప్రకటన వచ్చిన విషయం తెలిసిందే. సినిమా ప్రారంభానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ, మూవీ టీమ్ విడుదల చేసిన కాన్సెప్ట్ వీడియోతో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. అయితే ఈసారి అభిమానుల అంచనాలను అందుకోవడమే కాదు, సాధారణ ప్రేక్షకులను పూర్తిగా మెప్పించేలా సుజీత్ కథను మరింత బలంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వినిపిస్తోంది. ఓజీతో పవన్ కళ్యాణ్ కెరీర్‌లో భారీ విజయాన్ని అందించిన దర్శకుడు సుజీత్, ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ ను సిద్ధం చేస్తున్నారు. మొదటి భాగం చివర్లోనే సీక్వెల్ ఉంటుందని సిగ్నల్ ఇచ్చిన మూవీ టీమ్, తాజాగా ప్రత్యేక వీడియోతో రెండో భాగాన్ని అధికారికంగా ప్రకటించింది.

"తుఫాను వచ్చే ముందు ప్రశాంతత" అంటూ విడుదల చేసిన వీడియో ఆసక్తి రేకెత్తిస్తోంది. ఇందులో గంభీర అనే పాత్రకు సంబంధించిన తెలియని కథను ఓజీ 2లో చెప్పబోతున్నామని స్పష్టం చేశారు. వీడియోలో దర్శకుడు సుజీత్ కథను పవన్ కళ్యాణ్ కు వివరిస్తూ కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సినిమా కాన్సెప్ట్ ను రిఫ్లెక్ట్ చేసేలా రూపొందించిన చిత్రాలతో కూడిన పుస్తకాన్ని చూపించగా, పవన్ ఆసక్తిగా పరిశీలించిన దృశ్యాలు అభిమానులను ఆకట్టుకున్నాయి. "మీ పేరు ఏంటి?" అనే ప్రశ్నకు ఓజాస్ గంభీర అనే ఆన్సర్ రావడం, అదే సినిమా తొలి సీన్ అని సుజీత్ చెప్పడం విశేషం. వీడియోలో కనిపించిన విజువల్స్ ను బట్టి చూస్తే, ఓజీ 2 కథలో మెయిన్ పార్ట్ జపాన్ బ్యాక్ డ్రాప్ లో సాగనున్నట్లు అర్థమవుతోంది. గంభీర ఫ్యామిలీ భారత్ నుంచి జపాన్ కు వెళ్లడం, అక్కడ సమురాయ్ గా ఎదగడం, ఎదురైన సవాళ్లను అధిగమించి చివరకు భారత్ కు రావడం వంటి అంశాల చుట్టూ కథ తిరిగే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా ఓజీగా గంభీర ఎలా మారాడనే అంశాన్ని సీక్వెల్ లో క్లియర్ గా చూపించనున్నట్లు అర్థమవుతోంది. ఇప్పటికే విడుదలైన వీడియో సినిమాపై భారీ హైప్‌ను తీసుకొచ్చింది. షూటింగ్ కూడా ప్రారంభం కాకముందే ఈ స్థాయిలో చర్చ జరగడం అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం కొత్త ప్రాజెక్టులకు పెద్దగా కమిట్ కాకపోవడంతో, ఓజీ 2నే ఆయన నెక్స్ట్ మూవీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది సెకండాఫ్ లో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అయితే ఓజీ విజయాన్ని చూస్తే ఒక విషయం స్పష్టంగా కనిపిస్తుంది. అభిమానులు సినిమాను విపరీతంగా ఆదరించినప్పటికీ, సాధారణ ప్రేక్షకుల్లో మాత్రం అదే స్థాయి రెస్పాన్స్ కనిపించలేదనే అభిప్రాయం ఉంది. స్టైలిష్ మేకింగ్, పవన్ కళ్యాణ్ స్క్రీన్ ప్రెజెన్స్, యాక్షన్ ఎపిసోడ్స్ ఫ్యాన్స్ ను ఉర్రూతలూగించాయి. కానీ అందరికీ ఒకే స్థాయిలో కనెక్ట్ అయ్యే ఎమోషన్స్, కథలోని బలం మరింత ఉండాల్సిందనే చర్చ అప్పట్లో జరిగింది. అందుకే ఓజీ 2 విషయంలో సుజీత్ ముందున్న అసలు సవాలు అదే. కేవలం అభిమానులను మెప్పించడం కాదు, అన్ని వర్గాల ప్రేక్షకులు థియేటర్ల నుంచి సంతృప్తిగా బయటకు వచ్చేలా కథను రాసుకుంటే సీక్వెల్ మరో స్థాయికి చేరుతుంది. మరేం జరుగుతుందో చూడాలి.

## విషమే ఆహారమైతే..? కాజల్ 'ది ఇండియా స్టోరీ'



రోజూ తినే ఆహారమే స్లోగా ప్రాణాలకు ముప్పుగా మారితే? మనకు తెలియకుండానే విషపూరిత పదార్థాలు మన బాడీలోకి చేరి ఆరోగ్యాన్నే ప్రమాదంలోకి నెడితే..? ఇలాంటి ఆలోచింపజేసే అంశాన్నే మెయిన్ స్టోరీ లైన్ గా తీసుకుని రూపొందిన చిత్రం ది ఇండియా స్టోరీ. స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్, శ్రేయాస్ తల్పడే లీడ్ రోల్స్ నటించిన ఆ సినిమాపై తాజాగా విడుదలైన టీజర్ ఆసక్తి పెంచుతోంది. 'స్లో పాయిజన్ ఇన్ ప్రోగ్రెస్' అనే ట్యాగ్ లైన్ తో వస్తున్న ఆ సినిమా వ్యవసాయంలో ఎక్కువగా ఉపయోగించే పురుగుమందులు, కెమికల్స్ వల్ల ఆహారంలో ఏర్పడుతున్న ప్రమాదాలకు సంబంధించిన కథతో తెరకెక్కుతోంది. మనం ప్రతిరోజూ తీసుకునే ఆహారం వెనుక దాగి ఉన్న ఆరోగ్య ముప్పును సిల్వర్ స్క్రీన్ పై చూపించే ప్రయత్నం చేసినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. టీజర్‌లో కాజల్ అగర్వాల్, శ్రేయాస్ తల్పడే పాత్రలను చాలా ఇంటెన్స్‌గా చూపించారు. సమాజంలో చాలామందికి తెలియకుండా కొనసాగుతున్న ఒక సమస్యను వెలుగులోకి తీసుకురావడానికి వారు చేసే పోరాటం కథలో మెయిన్‌గా కనిపిస్తోంది. అవినీతి, వ్యవస్థలోని లోపాలు, ప్రజల ఆరోగ్యంపై వాటి ప్రభావాన్ని ఎమోషన్స్ తో పాటు థ్రిల్లింగ్ గా చెప్పే ప్రయత్నం దర్శకుడు చేసినట్లు టీజర్ చెబుతోంది. సినిమాకు చేతన్ డీకే దర్శకత్వం వహించగా, కథ, స్క్రీన్ ప్లేతో పాటు నిర్మాణ బాధ్యతలను సాగర్ బి.షిండే నిర్వహించారు. జీ స్టూడియోస్ సమర్పణలో రూపొందిన ఆ సినిమాను హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లో కూడా జులై 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. నార్త్‌తోపాటు సౌత్ ఆడియన్స్ ను కూడా ఆకట్టుకునేలా పాన్ ఇండియా రేంజ్ లో విడుదల చేస్తున్నారు. సినిమా ద్వారా కేవలం ఎంటర్టైన్మెంట్ మాత్రమే కాదు, ఒక సామాజిక సమస్యపై చర్చ ప్రారంభించాలన్నదే తమ లక్ష్యమని దర్శకుడు వెల్లడించారు. లక్షలాది మంది ప్రజలను ప్రభావితం చేస్తున్న సైలెంట్ హెల్త్ క్రైసిస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో సినిమాను తెరకెక్కించినట్లు తెలిపారు. శ్రేయాస్ తల్పడే కూడా ఆ అంశం ప్రతి కుటుంబానికీ సంబంధించినదేనని చెప్పారు. మనం తినే ఆహారం, మన ఆరోగ్యం మధ్య ఉన్న సంబంధంపై ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కాజల్ అగర్వాల్ కూడా సినిమా ఫ్యూచర్ జెనరేషన్స్ ఆరోగ్యంపై తల్లిదండ్రుల్లో ఉన్న ఆందోళనలను రిఫ్లెక్ చేస్తుందని పేర్కొన్నారు. మురళీ శర్మ, మనీష్ వాధ్వా, అతుల్ తివారీ, కమలేష్ సావంత్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఆ చిత్రానికి నిశాంత్ భాగవత్ సినిమాటోగ్రఫీ అందించగా, మంగేష్ ధాక్డే బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించారు. టీజర్‌కు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే, ఇది కేవలం థ్రిల్లర్ గా కాకుండా సమాజాన్ని ఆలోచింపజేసే చిత్రంగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి బాక్సాఫీస్ వద్ద ది ఇండియా స్టోరీ ఎలాంటి రిజల్ట్ అందుకుంటుందో వేచి చూడాలి.

## ప్రముఖ నటుడు, దర్శకుడు భాగ్యరాజ్ కన్నుమూత

### చెన్నైలో గుండెపోటుతో తుదిశ్వాస
### 25కు పైగా చిత్రాలకు దర్శకత్వం
### 75కు పైగా సినిమాల్లో నటన
### తెలుగులోనూ నటించిన దిగ్గజం
### ఎంజీఆర్ వారసుడిగా ప్రశంసలు
### ఆఖ్రీ రాస్తాతో హిందీలోనూ గుర్తింపు



ప్రముఖ తమిళ దర్శకుడు, నటుడు, కథా రచయిత కె. భాగ్యరాజ్ (73) గుండెపోటుతో చెన్నైలో కన్నుమూశారు. ఇటీవలే ఆయన నటి ఖుష్బూ కుమార్తె వివాహ వేడుకకు గోవాలో హాజరయ్యారు. ఇంతలోనే తుదిశ్వాస విడవడం సినీ పరిశ్రమను విషాదంలోకి నెట్టింది.

తమిళనాడులోని ఈరోడ్ జిల్లాలో భాగ్యరాజ్‌గా జన్మించారు. ప్రముఖ దర్శకుడు భారతీరాజా వద్ద సహాయ దర్శకుడిగా సినీ ప్రయాణం ప్రారంభించారు. అనంతరం దర్శకుడిగా, కథా రచయితగా, నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మధ్యతరగతి కుటుంబాల జీవనశైలిని ప్రతిబింబించే కథలు, సహజమైన సంభాషణలు, భావోద్వేగాలతో కూడిన చిత్రాలకు ఆయన పెట్టింది పేరు. 1980, 1990 దశకాల్లో తమిళ సినీ పరిశ్రమలో అత్యంత విజయవంతమైన దర్శకుల్లో ఒకరిగా నిలిచారు.

కెరీర్‌లో 25కు పైగా చిత్రాలకు భాగ్యరాజ్ దర్శకత్వం వహించారు. 75కిపైగా సినిమాల్లో నటించారు. ముందానై ముడిచ్చు, అంధా 7 నాట్కల్, డార్లింగ్ డార్లింగ్ డార్లింగ్ వంటి చిత్రాలు ఆయనకు చిరస్థాయి గుర్తింపు తెచ్చాయి. తెలుగులోనూ కుబేర, 35, సీత, రెడ్ అలర్ట్, మేం వయసుకు వచ్చాం వంటి చిత్రాల్లో మెరిశారు.

హిందీలోనూ ఆఖ్రీ రాస్తా చిత్రానికి దర్శకత్వం వహించారు. అమితాబ్ బచ్చన్, శ్రీదేవి, జయప్రద ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. భాగ్యరాజ్ సేవలను గుర్తించిన అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి, నటుడు ఎంజీఆర్.. సినీ రంగంలో తన వారసుడిగా ఆయనను ప్రశంసించడం విశేషం.

భాగ్యరాజ్‌కు భార్య పూర్ణిమ భాగ్యరాజ్, కుమారుడు శంతను భాగ్యరాజ్, కుమార్తె శరణ్య ఉన్నారు.

## మరో తెలంగాణ నేటివిటీ లవ్‌స్టోరీకి రంగం సిద్ధం!

మేమ్ ఫేమస్ సినిమాతో హీరోగా, డైరెక్టర్ గా ఒకేసారి ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించిన యంగ్ టాలెంట్ సుమంత్ ప్రభాస్.. ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తన గత సినిమాల్లో తెలంగాణ నేటివిటీ, నేచురల్ క్యారెక్టర్స్, యూత్‌కు కనెక్ట్ అయ్యే ఎమోషన్స్‌ను ప్రధాన బలంగా మార్చుకున్న సుమంత్.. ఈసారి కూడా అదే ఫ్లేవర్‌ను కొనసాగిస్తూ ఓ కొత్త లవ్ స్టోరీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ సినిమాకు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న డైరెక్టర్ సాయిలు కంపటి దర్శకత్వం వహించనున్నారని తెలుస్తోంది. తనతొలి సినిమాతోనే గ్రామీణ వాతావరణం, ఎమోషన్స్ ను సహజంగా చూపించగల డైరెక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్న సాయిలు.. ఇప్పుడు సుమంత్ ప్రభాస్ వంటి నేచురల్ పెర్ఫార్మర్‌తో చేతులు కలపడం ఆసక్తిని పెంచుతోంది. స్టోరీ సెలెక్షన్ లో ఇద్దరికీ ఉన్న ప్రత్యేక అభిరుచి ఈ కాంబినేషన్‌పై మంచి అంచనాలు ఏర్పడేలా చేస్తోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా తెలంగాణ నేపథ్యంలో సాగే సరదా ప్రేమకథగా రూపొందనుందని తెలుస్తోంది. గ్రామీణ



జీవనశైలి, స్థానిక సంస్కృతి, యూత్ రిలేషన్‌షిప్స్‌ను ఎంటర్టైనింగ్ గా చూపిస్తూ, ఎమోషన్స్ కు కూడా ప్రాధాన్యం ఇచ్చే విధంగా కథను రెడీ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఇటీవల తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన కొన్ని సినిమాలు ప్రేక్షకుల ఆదరణ పొందిన నేపథ్యంలో, ఈ ప్రాజెక్ట్ కూడా అదే తరహాలో ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో విశేషం ఏమిటంటే, ఈ సినిమాను ఏషియన్ ఫిల్మ్స్ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే సినిమాలను ప్రోత్సహిస్తున్న ఈ నిర్మాణ సంస్థ నుంచి వస్తున్న మరో యూత్‌ఫుల్ ప్రాజెక్ట్ కావడంతో ఇండస్ట్రీలో మంచి ఆసక్తి నెలకొంది. త్వరలోనే ఈ సినిమాకు అధికారిక పూజా కార్యక్రమంతో క్లాప్ కొట్టనున్నారని, అనంతరం నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. సుమంత్ ప్రభాస్ కెరీర్‌ను పరిశీలిస్తే, కమర్షియల్ అంశాలతో పాటు కథలో కొత్తదనానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్నాడు. మేమ్ ఫేమస్ తర్వాత ఆయన చేసిన సినిమాలు కూడా అదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఇప్పుడు సాయిలు కంపటి లాంటి కథ చెప్పడంలో ప్రత్యేకమైన శైలి ఉన్న డైరెక్టర్ తో జతకట్టడం ఆయన కెరీర్‌లో మరో ఆసక్తికరమైన అడుగుగా మారే అవకాశముంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే సినీ వర్గాల్లో డిస్కషన్ మొదలైంది. తెలంగాణ నేటివిటీ, వినోదం, ప్రేమ, భావోద్వేగాల మేళవింపుతో తెరకెక్కనున్న ఈ సినిమా సుమంత్ ప్రభాస్‌కు మరో గుర్తుండిపోయే సినిమాగా నిలుస్తుందేమో చూడాలి.

## ఫ్యామిలీ హీరో నుంచి వెర్సటైల్ స్టార్.. వెంకటేష్ కొత్త స్ట్రాటజీ!

టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో, మన విక్టరీ వెంకటేష్ ఎప్పుడూ ఫ్యామిలీ ఆడియన్స్‌కు ఫేవరెట్. అయితే, ఈసారి ఆయన రూట్ మార్చారు. కేవలం ఒకే జోనర్‌కు పరిమితం కాకుండా.. టాలీవుడ్‌లోని నలుగురు టాప్ డైరెక్టర్లతో నాలుగు డిఫరెంట్ జోనర్లలో సినిమాలు ఒకే చేసి అందరినీ షాక్‌కి గురిచేస్తున్నారు. క్లాస్, మాస్, కామెడీ, యాక్షన్.. ఇలా అన్ని రకాల ఎలిమెంట్స్‌తో బాక్సాఫీస్ దగ్గర గట్టిగా ప్లాన్ చేసిన వెంకయ్య కొత్త స్ట్రాటజీ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ వివరాలు చూద్దాం.. త్రివిక్రమ్ మార్క్ 'ఆదర్శ కుటుంబం': వెంకటేష్ లైనప్‌లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మొదటి ప్రాజెక్ట్ 'ఆదర్శ కుటుంబం'. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. త్రివిక్రమ్ అనగానే గుర్తొచ్చే చమత్కారమైన డైలాగులు, గుండెకు హత్తుకునే కుటుంబ విలువలు ఈ సినిమాలో పీక్స్‌లో ఉండబోతున్నాయట. వెంకీ మార్క్ నటనకు త్రివిక్రమ్ రైటింగ్ తోడైతే థియేటర్లలో నవ్వులు, ఎమోషన్స్ గ్యారెంటీ అని చెప్పొచ్చు. అనిల్ రావిపూడితో ఫుల్ లెంగ్త్ కామెడీ: వెంకటేష్-అనిల్ రావిపూడి కాంబినేషన్‌కు టాలీవుడ్‌లో తిరుగులేని క్రేజ్ ఉంది. ఇప్పటికే F2μ, F3 సినిమాలతో ప్రేక్షకులను పొట్టచెక్కలయ్యేలా నవ్వించిన ఈ జోడి, తాజాగా మరో ఫుల్ లెంగ్త్ కామెడీ కళ్యాణ్ రామ్, వెంకటేష్ తో మల్టీస్టారర్ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.. అనిల్ రావిపూడి మార్క్ హిలేరియస్ టైమింగ్,



వెంకీ బాడీ లాంగ్వేజ్ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానున్నాయి. వశిష్ట డైరెక్షన్‌లో భారీ యాక్షన్ డ్రామ మరోసారి ప్రూవ్ చేసిన లాలెట్టన్ బింబిసార, విశ్వంభర చిత్రాలతో విజువల్ వండర్స్ క్రియేట్ చేసిన యంగ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో వెంకటేష్ ఓ సినిమా చేయబోతున్నారు. ఇక ఇదొక భారీ బడ్జెట్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనుందని టాక్. ఎప్పుడూ సాఫ్ట్ రోల్స్ లో చూసే వెంకటేష్‌ను వశిష్ట ఒక పవర్‌ఫుల్ యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో ఎలా ప్రెజెంట్ చేయబోతున్నాడనే క్యూరియాసిటీ ఫ్యాన్స్‌లో గట్టిగా ఉంది. దర్శకుడు బాబీతో పక్కా మాస్ హంగామా: వెంకటేష్ కేవలం క్లాస్ సినిమాలే కాదు.. మాస్ ఆడియన్స్‌ను కూడా ఊపేయడానికి రెడీ అయ్యారు. మాస్ పల్స్ బాగా తెలిసిన డైరెక్టర్ బాబీ కాంబినేషన్‌లో వెంకీ ఒక పక్కా మాస్ ఎంటర్‌టైనర్‌ను ప్లాన్ చేస్తున్నారు. ఇక 'వెంకీ మామ' తర్వాత మళ్లీ వీరిద్దరి కాంబో రిపీట్ కానుండటంతో మాస్ ఫ్యాన్స్‌కు ఇదొక పెద్ద సర్ప్రైజ్ అని చెప్పాలి. వయసుతో సంబంధం లేకుండా ఈ తరం యంగ్ హీరోలకు గట్టి పోటీ ఇస్తూ వెంకటేష్ సెట్ చేసుకున్న ఈ ఫోర్-మూవీ లైనప్ నిజంగా గ్రేట్ అనిపించక మానదు. ఒకే సమయంలో నలుగురు క్రేజీ దర్శకులను లైన్‌లో పెట్టడం వెంకటేష్ బిజినెస్ స్ట్రాటజీకి నిదర్శనం. ఇక ఈ నాలుగు సినిమాలు గనుక బాక్సాఫీస్ దగ్గర హిట్ అయితే వెర్సటైల్ స్టార్‌గా వెంకటేష్ రేంజ్ మరో లెవెల్‌కు వెళ్లడం ఖాయం.

Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662